# ప్రభాత సమాచారం

https: epaper.
prabhathasamacharam.com

ఆదిలాబాద్ Digital Edition

మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్

■ శనివారం ।27 సెప్టెంబర్ 2025 । ■ 13 పేజీలు




## స్కందమాతగా సరస్వతీ అమ్మవారు

■ వైభవంగా శారదీయ శరన్నవరాత్రులు..

■ అలరిస్తున్న సాంస్కృతిక కార్యక్రమాలు

■ అమ్మవారి దర్శనానికి పాదయాత్రగావచ్చిన భక్తులు

బాసర శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి సన్నిధిలో కొనసాగుతున్న శ్రీ శారదీయ శరన్నవరాత్రి ఉత్సవాలు శుక్రవారం నాటికి ఐదో రోజుకు చేరుకున్నాయి. ఉత్సవాలలో ఐదో రోజున బాసర అమ్మవారు స్కందమాతగా భక్తులకు దర్శనమిస్తున్నారు. అమ్మవారికి పెరుగన్నం నైవేద్యంగా సమర్పించారు అర్చకులు. 10లో




# 'స్థానిక' ఎన్నికలకు సైరన్

■ స్థానికంలో 42 శాతం రిజర్వేషన్

■ జీవో విడుదల చేసిన ప్రభుత్వం..

■ ఇక మిగిలింది ఎన్నికల శంఖారావమే..!

■ జిల్లా స్థాయి అధికారులకు ఇప్పటికే ఆదేశాలు

■ ఏ క్షణమైనా మోగనున్న ఎన్నికల నగరా

■ పల్లెల్లో మళ్లీ మొదలైన ఎన్నికల కోలాహలం..

■ ఉత్తర్వుల జారీతో మొదలైన రాజకీయ సందడి

■ పట్టణాలు విడిచి గ్రామాల బాటపట్టిన ఆశావహులు

■ 'స్థానిక'పై పోరుపై తగ్గేదే లేదంటున్న యువత..

■ ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి

స్థానిక సంస్థల ఎన్నికలకు త్వరలో సైరన్ మోగనున్నది. ఎన్నికలపై ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. బీసీ రిజర్వేషన్‌ల జీవో విడుదల చేసింది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ శుక్రవారం ప్రభుత్వం జీవో నెం.9ను ప్రభుత్వం విడుదల చేసింది. ఆర్టికల్ 40 ప్రకారం స్టేట్ పాలసీ మేరకు నిర్ణయం తీసుకుంది. జీవోలో సామాజిక న్యాయం అంశాన్ని ప్రభుత్వం ప్రస్తావించింది. మరోవైపు స్థానిక ఎన్నికల నిర్వహణకు అవసరమైన కసరత్తు పూర్తయింది. పంచాయతీరాజ్ శాఖ క్షేత్రస్థాయిలో జిల్లా పరిషత్ ముఖ్య అధికారులు, జిల్లా పంచాయతీ అధికారులతో సంప్రదింపులు జరుపుతోంది. ఎన్నికల విధుల్లో పాల్గొనే రిటర్నింగ్ అధికారుల నుంచి చెక్‌పోస్టుల వరకు అన్నింటినీ ఎంపీడీవోలు ఖరారు చేశారు. గురువారం రాత్రే పంచాయతీరాజ్ శాఖ అకారులకు పంపినట్లు సమాచారం. క్షేత్ర స్థాయిలో అధికారులు, సిబ్బంది ఎవరూ సెలవులు తీసుకోవద్దనే ఆదేశాలు సైతం పంపినట్లు వినికిడి.




## అచ్చెల్లిలో విషాదం

■ ఎలుగుబంటి దాడిలో దంపతుల దుర్మరణం

■ శేఖర్, సుశీల కుటుంబ సభ్యుల్లో ఒకరికి ఉద్యోగం..

■ వైల్డ్ లైఫ్ ద్వారా ఇద్దరిపేరిట రూ.20లక్షల చొప్పున నష్టపరిహారం చెల్లిస్తామన్న ఎఫ్‌డీవో సుశాంత్

■ అంత్యక్రియల కోసం రూ.20వేలు అందజేత

■ దంపతుల మృతితో అచ్చెల్లి గ్రామంలో విషాద ఛాయలు

■ ఆదుకుంటామని అధికారులు, నాయకుల హామీ

సిర్పూర్(టి) మండలం అచ్చెల్లి గ్రామంలో విషాదం నెలకొంది. పశువులను మేతకు తరలించిన దంపతులపై ఎలుగుబంటి దాడి చేయడంతో సంఘటన స్థలంలోనే మృతి చెందారు. దీంతో వారి నలుగురు పిల్లలు అనాథలుగా మారారు.

అటవీ శాఖ, పోలీసు అధికారుల కథనం ప్రకారం.. అచ్చెల్లి గ్రామానికి చెందిన దూలం శేఖర్(45), దూలం సుశీల(38) భార్యాభర్తలు, వీరికి ముగ్గురు కూతుళ్లు, కుమారుడు ఉన్నారు. వీరు పశువులు కాస్తూ కుటుంబాన్ని పోషంచుకుంటున్నారు. గురువారం పెద్దబండ అటవీ ప్రాంతానికి పశువులను మేతకు తరలించారు. సాయంత్రం శేఖర్, సుశీల ఇంటికి చేరలేదు. కానీ పశువుల మాత్రం ఇంటికి చేరుకున్నాయి. దీంతో ఆందోళనకు గురైన పిల్లలు ఈ విషయాన్ని బంధువులకు చెప్పారు. చీకట్లో అడవిలో గాలించినా ఆచూకీ లభించలేదు. భయాందోళనకు గురైన పిల్లలు తక్షణమే ఎస్సై సురేష్‌కు సమాచారం అందించి తండ్రి ఫోన్ నంబర్‌ను ఇచ్చారు. కౌటాల సీఐ సంతోష్, ఎస్సై సురేష్ గాలింపు చేపట్టి రాత్రి 12 గంటల ప్రాంతంలో సెల్‌ఫోన్ సిగ్నల్స్ ఉన్న స్థలానికి చేరుకుని అక్కడ పడి ఉన్న మృతదేహాలను గుర్తించారు.




# జిల్లాను వదలని వాన..!

■ ముసురుతో పాటు పలుచోట్ల భారీ వర్షం ■ పొంగి ప్రవహిస్తున్న వాగులు ■ రాకపోకలకు అంతరాయం

అల్పపీడన ప్రభావంతో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న ముసురు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలను ముంచెత్తుతున్నది. నాలుగు రోజులుగా వర్షం పడుతుండగా, లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. ప్రాజెక్టుల్లోకి భారీగా వరద వచ్చి చేరుతుండగా, గేట్లు ఎత్తి దిగువకు వదులుతుండడంతో వాగులు వంకలు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. పంట పొలాలు నీట మునిగాయి. గ్రామీణ ప్రాంతాలు చిత్తడిగా మారాయి. మహారాష్ట్రలో కురుస్తున్న వర్షాలతో అక్కడి ప్రాజెక్టుల నుంచి విడుదల చేస్తున్న నీటితో నిర్మల్ జిల్లా బాసర వద్ద గోదావరి ఉధృతంగా ప్రవహిస్తోంది.

## ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

■ ఐలమ్మ స్ఫూర్తితో జిల్లా అభివృద్ధి కృషి

■ భూమి, భుక్తి కోసం పోరాడిన వీరనారి ఐలమ్మ

■ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా నివాళులర్పించిన నేతలు



## ప్రకృతి రమణీయం.. ఆధ్యాత్మిక శోభితం



■ నేడు, రేపు గంగ నీళ్ల జాతర

■ అమ్మలగన్నమ్మ అడెల్లి మహా పోచమ్మ

■ తరలిరానున్న భక్తులు ■ ఈ యేడాది బాలాలయలోనే -10లో

## జల సంరక్షణలో భేష్

■ మరోసారి నిర్మల్‌కు జాతీయ సాయిలో గుర్తింపు

■ జల్ సంచయ్ జన్ భాగీధారి పురస్కారం

■ వినూత్న కార్యక్రమాలతో విజయాలు సాధిస్తున్న జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

వివరాలు 12లో

నిర్మల్ జిల్లా గత కొన్ని రోజులుగా జాతీయ, రాష్ట్ర స్థాయిలో ఎన్నో గొప్పగొప్ప అవార్డులు సాధిస్తూ వస్తుంది. జిల్లా ఖ్యాతి దేశవ్యాప్తంగా విరాజిల్లుతుంది. ప్రభుత్వ శాఖల్లో ఉత్తమ పనితీరుతో ఎంతో గొప్ప పేరు సంపాదిస్తూ, ఎన్నో అవార్డులు, రివార్డులు సొంత చేసుకుంటుంది.



## వీరనారి చాకలి ఐలమ్మ
# జీవితం స్ఫూర్తిదాయకం

■ మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్
■ జిల్లా వ్యాప్తంగా ఘనంగా జయంతి వేడుకలు





**మంచిర్యాల, సెప్టెంబర్ 26 (ప్రభాత సమాచారం)** తెలంగాణ సాయుధ పోరాట వీరనారి చాకలి ఐలమ్మ జీవితం స్ఫూర్తిదాయకమని కలెక్టర్ కుమార్ దీపక్ పేర్కొన్నారు. శుక్రవారం సమీకృత కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో చాకలి ఐలమ్మ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ విముక్తి ఉద్యమంలో నిజాం నిరంకుశ పాలన నుంచి విముక్తి కోసం సాగిన పోరులో కీలక భూమిక పోషించారన్నారు. చాకలి ఐలమ్మ జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. అనంతరం గౌడ కులస్తులకు కాటమయ్య రక్ష కిట్‌లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో రజక సంఘం, రజక వృత్తిదారుల సంఘం నాయకులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు. జిల్లా కేంద్రంలోని చున్నంబట్టివాడ వంద ఫీట్ల రోడ్డులో జరిగిన కార్యక్రమంలో తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి నాయకులు సంగం లక్ష్మణ్, సంగెపు ఎల్లయ్య, కొలిపాక రమేష్, శంకర్,శ్రీకాంత్, వంకర్, ప్రభాకర్, మల్లన్న, స్వామి, చంద్ర మొగిలి పాల్గొన్నారు. మండలంలోని గుడిపేట 13వ బెటాలియన్‌లో జరిగిన వేడుకల్లో బెటాలియన్ కమాండెంట్ వెంకటరాములు, అసిస్టెంట్ కమాండెంట్ కాళీదాసు, బెటాలియన్ సిబ్బంది పాల్గొన్నారు.

**దండేపల్లి:** మండల కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో రజక సంఘం మండల అధ్యక్షుడు పుట్టపాక తిరుపతి, పట్టణ రజక సంఘం అధ్యక్షుడు అల్వాల సత్యం, అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షుడు లింగంపల్లి బాపు, నాయకులు సత్యం, వెంకటేష్, రఘు, రమేష్, నవీన్, రమేష్, వినయ్, సాయిప్రశాంత్ పాల్గొన్నారు.

**లక్షెట్టిపేట:** పట్టణంలో జరిగిన కార్యక్రమంలో లక్షెట్టిపేట మున్సిపల్ కమిషనర్ విజయ్‌కుమార్, రజక సంఘం సభ్యులు మందపల్లి రాజు, చిన్నలింగయ్య, నస్పూరి లింగయ్య, ఆయిల్ల సతన్న, నస్పూరి సత్తన్న, తిరుపతి, మందపల్లి మున్న, శ్రీనివాస్, శంకర్, భీమన్న, రాజయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎండీ ఆరీఫ్, అశోక్‌కుమార్ పాల్గొన్నారు.

**చెన్నూరు:** చెన్నూరులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్‌రెడ్డి, నాయకులు అంక గౌడ్, సత్యనారాయణగౌడ్, నాగరాజు, సత్యనారాయణ, ఖలీల్,రాజేష్, సుశీలకుమార్, శ్రీను, శ్రీకాంత్, పాల్గొన్నారు.

**మహిళా చైతన్యానికి చాకలి ఐలమ్మ ప్రతీక: సీపీ**

మహిళా చైతన్యానికి, ఆత్మగౌరవానికి చాకలి ఐలమ్మ ఒక ప్రతీక అని రామగుండం సీపీ అంబర్ కిషోర్ ఝా అన్నారు. శుక్రవారం కమిషనరే ట్ కార్యాలయంలో చాకలి ఐలమ్మ జయంతి వేడుకల సందర్భంగా రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, అధికారులు, సిబ్బంది పోలీస్ కమిషనరేట్ కార్యాలయం భవనం వద్ద ఐలమ్మ చిత్ర పటానికి పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. ఈకార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ శ్రీనివాస్, ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్, ఏఓ శ్రీనివాస్, ఇన్స్పెక్టర్లు భీమేష్, ఆర్ఐలు



దామోదర్, శ్రీనివాస్, వామన మూర్తి, సీపీఓ సిబ్బంది, వివిధ వింగ్స్ సిబ్బంది, ఏఆర్ సిబ్బంది పాల్గొన్నారు.



# వాగు పొంగింది.. ప్రాణం ఆగింది

అత్యవసర సమయానికి అడ్డొచ్చిన
అనార్‌పల్లి వాగు ప్రవాహం
వాగు మధ్యలోనే బిక్కు నాయక్ మృతి





**జైనూర్, సెప్టెంబర్ 26 (ప్రభాత సమాచారం)** అత్యవసర వైద్య సమయానికి ఆనార్ పల్లి వాగు ప్రవాహం కారణంగా చికిత్స ఆలస్యం కావడంతో వృద్ధుడి ఊపిరి ఆగిపోయింది. ఈ హృదయ విదారక ఘటన అనర్పల్లి వాగు వద్ద చోటు చేసుకుంది. వాగుపై వంతెన ఉండి ఉంటే బిక్కు నాయక్ ప్రాణాన్ని కాపాడుకునే వాళ్ళమని కుటుంబీకులు గ్రామస్తులు కన్నీరుమున్నీరవుతున్నారు. వివరాల్లోకి వెళితే.. కెరామెరి మండలం జనకాపూర్ గ్రామానికి చెందిన పవార్ బిక్కు నాయక్ (78) గురువారం మధ్యాహ్నం ఛాతిలో నొప్పిగా ఉందని కుటుంబీకులకు తెలుపగా గ్రామస్తులు బిక్కు నాయక్‌ను ఆటోలో ఆసుపత్రికి తరలించేందుకు అనార్ పల్లి వాగు వద్దకు వచ్చారు. నిన్నటి నుంచి కురుస్తున్న భారీ వర్షాలకు అనార్‌పల్లి వాగు ఉధృతంగా ప్రవహిస్తూ ఉండడంతో అవతలి వైపు వెళ్లే మార్గం లేక దిక్కుతోచని స్థితిలో జనకాపూర్‌కు తిరుగు ప్రయాణం అయ్యారు. మళ్లీ శుక్రవారం ఉదయం 7 గంటలకు ఛాతిలో నొప్పి ఎక్కువగా ఉందని చెప్పడంతో కేరమేరీ ఆసుపత్రికి తరలించే క్రమంలో అనార్ పల్లి వాగు వద్ద నీటి ప్రవాహం అధికంగా ఉండటంతో అతి కష్టం మీద గ్రామస్తులు భుజాలపై మోసుకొని వాగు దాటించే ప్రయత్నం చేసిన వాగు మధ్యలోనే బిక్కు నాయక్ ప్రాణాలను వదిలారు. ఈ ఘటనపై జిల్లా చైర్మన్ రాథోడ్ రమేష్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.



## నిర్ధారణే, నివారణకు మార్గం

### క్షయ వ్యాధిపై అవగాహన, వైద్య శిబిరం

**కన్నెపల్లి, సెప్టెంబర్ 26 (ప్రభాత సమాచారం)** క్షయ వ్యాధి నిర్ధారణే, నివారణకు మార్గమని క్షయ వ్యాధి బెల్లంపల్లి డివిజన్ సూపర్వైజర్ శ్రీపల్లి శశికాంత్ అన్నారు. కన్నెపల్లి మండల కేంద్రంలోని ఆయుష్ ఆరోగ్య స్వస్థత కేంద్రంలో శుక్రవారం క్షయ వ్యాధిపై అవగాహన నిర్వహించి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఆయన మాట్లాడుతూ.. క్షయ వ్యాధి నివారణకై అవగాహన కల్పిస్తూ రెండు వారాలకు పైగా దగ్గు లక్షణాలు ఉంటే క్షయ వ్యాధిగా అనుమానించాలని జిల్లాలోని ప్రతి ఆరోగ్య కేంద్రంలో క్షయ వ్యాధి నిర్ధారణ తెమడ పరీక్షలు ఉచితంగా చేస్తున్నామని, వ్యాధి నిర్ధారణ జరిగితే ఉచితంగా చికిత్స అందిస్తూ, చికిత్స పూర్తయ్యే వరకు ప్రతినెల 1000 చొప్పున పోషణ భత్యాన్ని ప్రభుత్వం అందిస్తుందని ఆయన తెలిపారు. వ్యాధి నిరోధక శక్తి తక్కువ ఉన్నవారికి ఈ వ్యాధి తొందరగా వ్యాపిస్తుందని, అందుకు అన్ని రకాల పోషకాహారాలు దొరికే ఆహారాన్ని తీసుకోవడం ఉత్తమ మార్గం అన్నారు. సత్వరమే వ్యాధి నిర్ధారణ జరిగి చికిత్స ప్రారంభించి వ్యాధి వ్యాప్తిని అరికట్టవచ్చని, ఈ వైద్య శిబిరంలో అవసరం ఉన్నవారికి అన్ని రకాల వైద్య పరీక్షలు చేస్తున్నామని అలాగే ఎక్స్ రే అవసరం ఉన్నవారిని 52 మందిని బెల్లంపల్లి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి 102 వాహనం ద్వారా తీసుకెళ్లి పరీక్షల నిమిత్తం పంపిస్తున్నామన్నారు. అయితే అక్కడ వారికి బిపి, షుగర్, హెచ్ఐవి, హెపటైటిస్, టి.బి. పరీక్షలు నిర్వహించారు. అలాగే 119 మందిని స్క్రీన్ చేయడం జరిగింది. కాగా ఈ శిబిరంలో హెల్త్ సూపర్వైజర్ ఇందిర,హెల్త్ అసిస్టెంట్ ఉమాశంకర్, వైద్యసిబ్బంది ఉమామహేందర్, శిరీష, కళ్యాణి పంచాయతీ కార్యదర్శి రాజ్ కూమార్, ఏఎన్ఎంలు హేమలత, శ్రీవాణి, రజిత ,రేణుక, ఆశా కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు

## జర్నలిస్టుల అక్రిడిటేషన్ల కార్డుల గడువు పొడగింపు

### ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం

**ఆదిలాబాద్, సెప్టెంబర్ 26 (ప్రభాత సమాచారం)** ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. జర్నలిస్టుల అక్రిడిటేషన్ల కార్డుల గడువు మరోసారి పొడిగించింది. వచ్చే డిసెంబర్ 31వ తేదీ వరకు పొడిగిస్తూ శుక్రవారం సాయంత్రం ఉత్తర్వులు జారీ చేసింది. కాగా గత 22 నెలలుగా అక్రిడేషన్ కార్డుల కాల పరిమితిని ప్రతీ మూడు నెలలకు ఒకసారి పొడిగిస్తూ వస్తోన్న విషయం తెలిసిందే. అక్రిడిటేషన్ కార్డుల గడువు పొడిగించడం ఇది ఆరోసారి కావడం గమనార్హం.

## వీరనారి చాకలి ఐలమ్మ

### బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

**బోథ్, సెప్టెంబర్ 26 (ప్రభాత సమాచారం)** నియోజకవర్గ కేంద్రంలో వీరనారి చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా శుక్రవారం నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ హాజరై చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నిజాం నిరంకుశ పాలన నుంచి విముక్తి కోసం సాగిన పోరులో కీలక భూమిక పోషించారన్నారు. భూమి కోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ అని, అందరం ఏకమై చాకలి ఐలమ్మ ఆశయాలను సాధిద్దామని అన్నారు. బోథ్‌లో గతంలో ఇచ్చిన మాట ప్రకారం దోబీ ఘాట్



నిర్మాణానికి రూ. 20 లక్షలు మంజూరు చేశామని వెంటనే పనులు మొదలు పెట్టుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సంధ్యారాణి, మాజీ ఎంపీపీ తుల శ్రీనివాస్, మాజీ సర్పంచులు, సంఘం అధ్యక్షుడు శ్రీధర్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల ప్రభుత్వ అభివృద్దే లక్ష్యం : ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

**ఇంద్రవెల్లి, సెప్టెంబర్ 26 (ప్రభాత సమాచారం)** గ్రామాల అభివృద్దే లక్ష్యమని ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. శుక్రవారం మండలంలోని హర్కాపూర్ (అంద్ గూడ) గ్రామంలో 12 లక్షలతో మంజూరైన నూతన అంగన్వాడి కేంద్ర భవన నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గ్రామాల అభివృద్దే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. భవన నిర్మాణం నాణ్యతతో చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ముకడే ఉత్తమ్, తాసిల్దార్ ప్రవీణ్ కుమార్, ఇంచార్జి ఎంపీడీవో జీవన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఎండీ జహీర్, నాయకులు మసూద్, మాణిక్ రావ్ తదితరులు పాల్గొన్నారు.





# అటవీ భూమి కబ్జా చేస్తే కఠిన చర్యలు

■ అక్రమంగా వేసుకున్న గుడిసెల తొలగింపు ■ ఎఫ్‌డిఓ రామ్మోహన్





**జన్నారం, సెప్టెంబర్ 26 (ప్రభాత సమాచారం)**

అటవీ భూమని కబ్జా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎఫ్‌డీవో రామ్మోహన్ హెచ్చరించారు. కవ్వాల్‌టైగర్ జోన్‌లోని జన్నారం అటవీ డివిజన్ ఇంధన్‌పల్లి రేంజ్ పరిధిలోగల లోత్‌ఒర్రె అటవీ బీట్‌లో మూడు నెలలుగా కమరం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(యు), లింగాపూర్, జైనూర్ మండలాలకు చెందిన ఆదివాసీలు కొందరు కబ్జా చేసి గుడిసెలు వేశారన్నారు. వారిపై అటవీచట్టం కేసులు పెట్టామని ఎఫ్‌డీవో తెలిపారు. శుక్రవారం ఎఫ్‌డీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ మూడు మండలాలకు చెందిన ఆదివాసులు దట్టమైన అటవి ప్రాంతంలో సుమారు 350 చెట్లను తొలగించారని, మొలకెత్తుతున్న చెట్లను చదును చేశారని వారిపై కేసులు పెట్టి రిమాండ్‌కు పంపించామన్నారు. మూడు నెలలుగా కౌన్సెలింగ్ నిర్వహించినా ఫలితం లేకపోవడంతో కేసులు తప్పలేదన్నారు. ఈ నేపథ్యంలో శుక్రవారం సుమారు 350 మందికిపైగా సిబ్బంది, లక్షెట్టిపేట రమణమూర్తి సాయంతో పోలీసు సిబ్బందితో తాత్కాలిక గుడిసెలను తొలగించామన్నారు. శాంతిభద్రతలను కాపాడుతూ అటవిని కాపాడుకున్నామన్నారు. అటవిని కాపాడుకునే బాధ్యత అందరిపై ఉందన్నారు. అటవీ భూమిని కబ్జా చేస్తే కేసులు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. సమావేశంలో అటవీ సిబ్బంది పాల్గొన్నారు.

# రూ.61 లక్షల 61666 నోట్లతో అమ్మవారికి అలంకరణ



**బెల్లంపల్లి, సెప్టెంబర్ 26 (ప్రభాత సమాచారం)**

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలో దుర్గామాత శరన్న వరాత్రి ఉత్సవాలు అట్టహాసంగా జరుగుతున్నాయి. అందులో భాగంగా పట్టణంలోని బాబు క్యాంపు బస్తీ లోని వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయంలో కొలువుదీరిన దుర్గాదేవి అమ్మవారు శుక్రవారం ధనలక్ష్మి అవతారంలో ప్రత్యక్షమైంది. భక్తులు రూ. 61 లక్షల 61 వేల 666 నోట్లతో అలంకరించారు. ఈ సందర్భంగా ధనలక్ష్మి అవతారంలో కొలువుదీరిన అమ్మవారికి భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు చేశారు. మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి సామూహిక పూజలు చేశారు. నైవేద్యాలు సమర్పించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ధనలక్ష్మి అవతారంలో భక్తులకు దర్శనమించిన దుర్గామాతను తిలకించడానికి పెద్ద ఎత్తున వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయానికి తరలి వచ్చారు. అమ్మవారి ధనలక్ష్మి అవతారం భక్తులను ఎంతగానో ఆలరించింది. దుర్గాదేవీ మండప నిర్వాహకులు భక్తులకు ఎటువంటి కలగకుండా ఏర్పాట్లు చేసి, తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## గ్రామ పంచాయతీల్లో చేయూత పింఛన్ల పంపిణీ

**మందమర్రి, సెప్టెంబర్ 26 (ప్రభాత సమాచారం)**

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లాలోని మందమర్రి మండలం బొక్కలగుట్ట, పులిమడుగు గ్రామ పంచాయతీల పింఛను లబ్ధిదారులకు తపాలా శాఖ సమన్వయంతో ఆయా గ్రామపంచాయతీల పంచాయతీ కార్యాలయాలలో చేయూత పింఛన్లు పంపిణీ చేయడం జరిగిందని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్ ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామీణ అభివృద్ధి సంస్థ జిల్లా ప్రాజెక్టు అధికారి (పింఛన్లు) డి. అన్నాజీ, టి.జి. ఆన్లైన్ సమన్వయకర్త నరేష్, బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ సహదేవరావులు ఆయా గ్రామపంచాయతీ పరిధిలోని పంచాయతీ కార్యాలయాలలో శుక్రవారం చేయూత పింఛన్లను పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. గతంలో లబ్ధిదారులు ప్రయాణ ఖర్చులు భరించుకొని తిమ్మాపూర్ గ్రామపంచాయతీ వెళ్లి పింఛను తీసుకునేవారని, సమస్యను పరిష్కరించేందుకు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఆయా గ్రామపంచాయతీల పరిధిలోని పంచాయతీ కార్యాలయాలలో లబ్ధిదారులకు పింఛను అందించడం జరుగుతుందని ఆయన తెలిపారు.



## వీరత్వానికి ప్రతీక ఛత్రపతి శివాజీ మహారాజ్ : ఎమ్మెల్యే ఏలేటి

**మామడ, సెప్టెంబర్ 26 (ప్రభాత సమాచారం)**



యువకులు నమ్మిన సిద్ధాంతం కోసం నడుం బిగించి ముందుకు నడవాలని, అలాగే వీరత్వానికి ఛత్రపతి శివాజీ మహారాజ్ ప్రతీక అని, యువత లక్ష్యసాధనకు శివాజీని ఆదర్శంగా తీసుకోవాలని ఎమ్మెల్యే వేలేటి మహేశ్వర్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద ఏర్పాటు చేసిన ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహాన్ని ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశం కోసం ధర్మం కోసం ఎంతగానో ఛత్రపతి పోరాటం చేశాడని, అలాగే,ప్రజా సంక్షేమం కోసం నిరంతరం కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రావుల రామనాథ్, బాపురెడ్డి, మెడిసిమ్మ రాజు, పప్పీసెట్ ,నవీన్, చిన్నారెడ్డి, నరేష్, శ్రీనివాస్, సమంత్ రెడ్డి , సోయాబ్ రావు, నవీన్ గౌడ్, వెంకటేశ్వరరావు, నరేందర్, చక్రపాణి, లింగారెడ్డి , వెంకట్ రెడ్డి, యువకులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

# చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి మరువలేనిది

**నిర్మల్ జిల్లా అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్**



**నిర్మల్, సెప్టెంబర్ 26 (ప్రభాత సమాచారం)**

చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి మరువలేనిదని జిల్లా స్థానిక అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ తెలిపారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో చాకలి ఐలమ్మ జయంతిని అధికారికంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ఐలమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, చాకలి ఐలమ్మ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని అధికారులకు సూచించారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి మరువలేనిదని గుర్తు చేశారు. నాటి కాలంలోనే దొరలు, భూస్వాములకు వ్యతిరేకంగా పోరాటం చేసి తెలంగాణా పోరాటాల చరిత్రలో ఒక గొప్ప అధ్యయనాన్ని లిఖించిందని తెలిపారు. వెట్టి చాకిరి నిర్మూలనకు పాటుపడిన గొప్ప మహిళ అని వివరించారు. చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తితో మనమంతా ముందుకు సాగాలని అకాంక్షించారు. చాకలి ఐలమ్మ లాంటి వీర వనితల చరిత్రను నేటి తరం ప్రజలు తెలుసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఆర్డీఓ రత్నకళ్యాణి, జిల్లా బీసీ సంక్షేమ అధికారి శ్రీనివాస్, వివిధ శాఖల అధికారులు,రజక సంఘం అధ్యక్షులు సట్ల నర్సయ్య, శంకర్, సంఘాల నాయకులు, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## ఏటీసీలతో ఉపాధి అవకాశాలు

**జిల్లాలో రూ.20 కోట్లతో భవనాల నిర్మాణం**

**మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల, సెప్టెంబర్ 26 (ప్రభాత సమాచారం)**

ప్రభుత్వం అడ్వాన్సుడ్ టెక్నాలజీ సెంటర్ల ద్వారా నిరుద్యోగ యువతకు అధునాతన సాంకేతిక విద్యను అందించేందుకు చర్యలు తీసుకుంటుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని మంచిర్యాల, నస్పూర్, మందమర్రి ప్రాంతాలలో ఏర్పాటు చేసిన అడ్వాన్సుడ్ టెక్నాలజీ సెంటర్లను సందర్శించి పనుల ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 27వ తేదీన అడ్వాన్సుడ్ టెక్నాలజీ సెంటర్లను ప్రారంభానికి సిద్ధం చేయాలని తెలిపారు. నిరుద్యోగ యువతకు నూతన పరికరాల ద్వారా అధునాతన సాంకేతిక విద్యను అందించే విధంగా ప్రభుత్వం ఎ.టి.సి. లను ఏర్పాటు చేసిందని తెలిపారు. యువత ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని వృత్తి విద్యలో నైపుణ్యత సాధించి స్వయం ఉపాధి పొందాలని తెలిపారు. అనంతరం మందమర్రి మండల కేంద్రంలోని మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయాన్ని సందర్శించి మండల పరిధిలో కొనసాగుతున్న పనుల పురోగతి వివరాలను పరిశీలించారు. మండలంలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని, ప్రజా సంక్షేమంలో భాగంగా పారిశుధ్య నిర్వహణ, త్రాగునీటి సరఫరా ఇతర కార్యక్రమాలను పకడ్బందీగా అమలు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.






# ఉపాధిహామీలో నిధుల దుర్వినియోగం

**వాంకిడి, సెప్టెంబర్ 26 (ప్రభాత సమాచారం)**
ఉపాధిహామీ పథకం కింద చేపట్టిన పనుల్లో నిధులు దుర్వినియోగమైనట్లు అధికారులు వెల్లడించారు. మండల పరిషత్ కార్యాలం సమావేశ మందిరంలో 2045-25 సంవత్సరంలో చేపట్టిన ఉపాధిహామీ పనులపై శుక్రవారం ప్రజావేదిక కార్యక్రమం నిర్వహించారు. మండలంలోని 28 గ్రామ పంచాయ తీలలో 69153228 కోట్ల పనులు చేపట్టగా జరిగిన పనులపై డీఆర్పీలు ఇటీవల చేసిన తనిఖీల్లో ఉపాధిహామీ పథకంలో రూ. 3,98,283 దుర్వినియోగం జరిగినట్లు ఎస్ఆర్పీ రవి వెల్లడించారు. పలు గ్రామాల్లో పర్కులేషన్ ట్యాంక్‌లు నిర్మించినా వర్షాకాలంలో అవి కొట్టుకుపోవడం, మరి కొన్ని గ్రామాల్లో కుంటలను చదును చేసి రైతులు వ్యవసాయ పంటలు పండించడంతో నిధులు దుర్వినియోమైనట్లు తనిఖీ బృందం వెల్లడించింది. బినామి పేర్లతో కూలీల డబ్బులు కాజేయడం, అర్హులైన వారికి జాబ్‌కార్డులు ఇవ్వక పోవడం, కూలీలకు ఇవ్వాల్సిన డబ్బులు కొంత మంది మేట్లు సొంతంగా వాడుకోవడం, ఒక్కో ఇంట్లో రెండేసి జాబ్‌కార్డులు ఇవ్వడం లాంటి సంఘటనలు తనిఖీ బృందం అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ఉపాధిహామీ పనులు ప్రజలకు, రైతులకు ఉపయోగ పడేలా ఉండాలని ప్రజలకు అవసరమైన పనులను మాత్రమే చేపట్టాలని డీఆర్‌డీవో దత్తారాం ఈసందర్భంగా పేర్కొన్నారు. మండలంలో చేపట్టిన పనులపై టీఏ, ఎఫ్‌లు నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్ల పనులు ఉపయోగకరంగా లేకుండా పోయాయని తెలిపారు. ప్రతి గ్రామ పంచాయతీలో నిర్మించిన పర్కులేషన్ ట్యాంక్‌లను రైతులు చదును చేసి పత్తి పంటలు పండించారని అన్నారు. దీంతో లక్షల రూపాయలు వృధా అయ్యాయని చెప్పారు. ఎవరైతే రైతులు పీటీ ట్యాంకులను చదును చేసి పత్తి పంటలు వేశారో వారికి నోటీసులు జారి చేసి రికవరీ చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఉపాధిహామీ నిధుల దుర్వినియోగానికి పాల్పడిన టీఏ, ఎఫ్ఏ, కార్యదర్శులకు రూ. 50 వేలు జరిమానా విధించడంతో పాటు 1,79, 499 నిధులకు సంబంధించిన పనులపై సిబ్బంది వివరణకు అధికారులు ఆదేశించారు. దుర్వినియోగమైన రూ. 1,68, 784 నిధులను సంబంధిత టీఏ, ఎఫ్ఏ, కార్యర్శుల ద్వారా రికవరీ చేయనున్నట్లు అధికారులు అన్నారు. బినామి పేర్లపై కూలీ డబ్బులు తీసుకున్న వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. విధులకు గైర్హాజరవ్వుతున్న సోనాపూర్ ఎఫ్ఏ చందును సస్పెండ్ చేసినట్లు అధికారులు వెల్లడించారు. కార్యక్రమంలో హెచ్ఆర్ చంద్రశేఖర్, డీవీఓ అంజనేయులు, ఎస్‌టీఎం వేణు, అంబుస్‌మెన్ సాయి శ్రీ, ఎంపీడీఓ ఖాజాఅజీజోద్దిన్, ఈజీఎస్ ఏపీఎం శ్రావణ్, పీఏసీఎస్ చైర్మన్ జాబిరె పెంటు, ఎస్ఆర్పీ రవి ఉపాధిహామి సిబ్బంది, కార్యదర్శులు పాల్గొన్నారు.



## చాకలి ఐలమ్మ పోరాటం
# అందరికీ స్ఫూర్తిదాయకం

**ఆదిలాబాద్, సెప్టెంబర్ 26 (ప్రభాత సమాచారం)**
వీర వనిత చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి మహిళ శక్తికి స్ఫూర్తిదాయకమని ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి అన్నారు. శుక్రవారం జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ జయంతిని పురస్కరించుకుని రిమ్స్ ఆసుపత్రి వద్ద ఏర్పాటు చేసిన చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఐలమ్మ సంఘ సేవకురాలుగా, సాయుధ రైతాంగ పోరాటంలో ప్రదర్శించిన పోరాట పటిమతో వీరవనితగా చరిత్రలో నిలిచిపోయారని తెలిపారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు ఐలమ్మ పెత్తందారుల దురాగతాలను ఎండగడతూ, నిజాం నిరంకుశ రజాకార్లకు, దేశ్‌ముఖ్‌లకు వ్యతిరేకంగా ఐలమ్మ పోరాడారన్నారు. ఆమె చేసిన పోరాటమే తెలంగాణ సాయుధ పోరాటానికి స్ఫూర్తి అన్నారు. సమాజహితం కోసం పోరాటం చేసిన మహనీయుల స్ఫూర్తి, వారి జయంతి, వర్ధంతిని అధికారికంగా ప్రభుత్వం నిర్వహిస్తుందని తెలిపారు. జిల్లా వెనుకబడిన తరగతుల అధికారి, రజక సంఘ నాయకులు, జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ మద్యం అమ్మకాన్ని నిషేధించిన దేగామా గ్రామస్తులు

**బజార్‌హత్నూర్, సెప్టెంబర్ 26 (ప్రభాత సమాచారం)**
బజార్‌హత్నూర్ మండలంలోని దేగామ గ్రామంలో అక్రమ మద్యం అమ్మకాన్ని నిషేధిస్తూ తీర్మానం చేసినా.. మద్యం అమ్ముతుండడంతో గ్రామస్తులు అక్రమ మద్యం బాటిల్లు ధ్వంసం చేసిన ఘటన మండలంలో చోటుచేసుకుంది. స్థానికులు మాట్లాడుతూ.. గ్రామంలో అక్రమ మద్యం అమ్మకాలు జరుగుతున్న దుకాణాలలో మద్యం అమ్మకాలను పూర్తిగా నిషేధించాలని పలుమార్లు ఎక్సైజ్, పోలీస్ అధికారులకు ఫిర్యాదులు చేశామని తెలిపారు. అయినా అక్రమంగా మద్యం అమ్మకాలు కొనసాగుతుండడంతో ఆగ్రహించిన గ్రామస్తులు శుక్రవారం అక్రమంగా దుకాణాలలో నిల్వ ఉన్న మద్యం బాటిళ్లను ధ్వంసం చేసినట్లు స్థానికులు తెలిపారు. అక్రమంగా మద్యం అమ్ముతున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.



## జాతీయ స్థాయి అవార్డు సాధించిన
# కలెక్టర్‌ను సన్మానించిన అధికారులు



**మంచిర్యాల, సెప్టెంబర్ 26 (ప్రభాత సమాచారం)**
జల్ సంజయ్ జన్ భగీదారి అవార్డుకు మంచిర్యాల జిల్లా ఎంపిక కావడంలో విశేష కృషి చేసిన జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ను జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో శాలువాతో సన్మానించి మొక్కను అందజేశారు. జిల్లాలో పూర్తి అయిన 84 వేల 549 పనులను కేంద్ర బృందం తనిఖీ చేసిన అనంతరం జిల్లాలో భూగర్భ జలాల అభివృద్ధికై కృషి చేసినందుకుగాను మంచిర్యాల జిల్లాను అవార్డుకు ఎంపిక చేయడం జరిగింది. ఈ సందర్భంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ స్థాయి అవార్డు మంచిర్యాల జిల్లాకు రావడానికి కృషి చేసిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, పి. ఎం. కె. ఎస్. పై. సిబ్బంది పాత్ర చాలా ఉందని, భవిష్యత్తులో మరిన్ని అవార్డులు సాధించేలా కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మండల పంచాయతీ అధికారులు, ఎ.పి.ఓ.లు, ఈ.సి.లు, టి.ఎ.లు, సి.ఓ.లు, ఎఫ్.ఎ.లు పాల్గొన్నారు.



# కల్తీ నూనె విక్రయాలు

**బెల్లంపల్లి, సెప్టెంబర్ 26 (ప్రభాత సమాచారం)**
దీపం నూనె పేరుతో కల్తీ నూనె విక్రయాలు బెల్లంపల్లి పట్టణంలో జోరుగా సాగుతున్నాయి. మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని ఓల్డ్ జీఎం ఆఫీస్ దగ్గర హెూల్ సేల్ కిరాణా షాపు వ్యాపారి దీపం నూనె పేరుతో కల్తీ నూనె విక్రయిస్తున్నాడని సమాచారం మేరకు శుక్రవారం బెల్లంపల్లి మున్సిపల్ ఎన్విరాన్మెంట్ అధికారి జవాన్లతో కలిసి కిరాణా షాపులో తనిఖీ నిర్వహించారు. డ్రమ్ములో నుంచి పైపు ద్వారా ఆయిల్ తీసి అమ్ముతున్నట్లు గుర్తించారు. నూనె డ్రమ్మును షాప్ బయటికి తీసుకువచ్చారు. వాహనం తెప్పించి మున్సిపల్ కార్యాలయానికి తరలిస్తున్నట్లు చెప్పి అక్కడి నుంచి వెళ్లిపోయారు. కిరాణా షాప్‌లో పలువురు స్థానికులు నూనె కొనడానికి వెళ్ళగా డ్రమ్ములో నుండి తీసిన లీటరు నూనెకు రూ.160 ధరకు విక్రయిస్తున్నట్లు తెలిపారు. గత కొద్ది రోజులుగా శ్రావణమాసం నుంచి గణపతి నవరాత్రి, దుర్గామాత పండుగలు రావడంతో హోల్ సేల్ కిరాణా వ్యాపారి కల్తీ నూనెను సామాన్య ప్రజలకు అంట కడుతూ సొమ్ము చేసుకుంటున్నాడని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. తనిఖీ చేసిన మున్సిపల్ శాఖ అధికారుల్లో ఓ అధికారి కిరాణా షాపు యజమానికి పరిచయం ఉండడంతో నామమాత్రపు తనిఖీ నిర్వహించి అక్కడినుండి వెళ్ళిపోయినట్లు సమాచారం. బెల్లంపల్లిలో కొన్ని కిరాణా షాపుల్లో వ్యాపారులు గణపతి నవరాత్రి, దుర్గామాత పండుగలను పురస్కరించుకొని దీపం నూనె పేరుతో కల్తీ నూనె విక్రయాలకు ఒడిగట్టినట్టు పట్టణంలో చర్చ నడుస్తోంది. ఈ దాడిలో ఇంచార్జి శానిటరీ ఇన్స్పెక్టర్ సునీల్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ సంతోష్, జవాన్లు రామస్వామి, సిబ్బంది ఉన్నారు. దీపం నూనె పేరుతో లక్ష్మి నరసింహ ట్రేడర్స్ హోల్ సేల్ షాపులో తనిఖీ చేసిన విషయంపై బెల్లంపల్లి మున్సిపల్ కమిషనర్ తన్నీరు రమేష్‌ను వివరణ కోరగా షాప్‌లో కవర్ ప్యాకెట్లు స్వాధీనం చేసుకున్నట్లు వాటితో పాటు కొబ్బరి కాయల విషయం తన దృష్టికి వచ్చిందని మార్కెట్లో ఉన్న రేటు ప్రకారమే అమ్ముతున్నాడని తెలిపారు. కల్తీ నూనె విషయం పై తెలుసుకుంటానని అన్నారు. పూర్తి సమాచారం కొరకు ఇన్చార్జి శానిటరీ ఇన్స్పెక్టర్ సునీల్‌కు ఫోన్ ద్వారా సమాచారం కోరగా కల్తీ నూనె డ్రమ్మును షాపు నుండి తీసి పక్కన ఉన్న ఓ ఇంటి వద్ద ఉంచినట్లు, మున్సిపల్ వాహనంలో కార్యాలయానికి తరలించి శాంపిల్ కోసం నూనెను పంపిస్తామంటూ మాట దాటవేశాడు.

# ప్రమాదకరంగా తెప్పలపై వాగు దాటుతున్న గ్రామస్థులు

**ఆసిఫాబాద్, సెప్టెంబర్ 26 (ప్రభాత సమాచారం)**
జిల్లా కేంద్రానికి కేవలం 4కిలో మీటర్లు దూరంలో ఉన్న గుండి గ్రామానికి వంతెన లేక గ్రామస్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గ్రామ పెద్ద వాగుపై 2006లో వంతెన నిర్మాణం ప్రారంభించగా నేటికీ పిల్లర్ల దశలోనే మగ్గుతోంది. దీంతో ఆ గ్రామస్థుల వంతెన కల కలగానే మిగిలిపోతొంది. వర్షా కాలంలో గ్రామానికి జిల్లా కేంద్రానికి రాకపోకలు నిలిచిపోతాయి. ఏదైనా అత్యవసరమైతే నాటు పడవ, థర్మకోల్‌తో చేసిన తెప్పలే గ్రామస్థులకు దిక్కవుతున్నాయి. గ్రామస్థులు అనేక సార్లు ఫిర్యాదులు చేసిన, ధర్నాలు చేసిన ఫలితం లేకుండా పోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో వంతెన పూర్తి అయ్యేవరకు ఎన్నికలు బహిష్కరిస్తామని గ్రామస్థులు బోర్డులు పెట్టగా అధికారులు సర్ది చెప్పి ఎన్నికలు జరిపించారు. జిల్లా ఇన్‌చార్జి మంత్రి గా ఉన్న సీతక్క గ్రామాన్ని సందర్శించి వాగులో నడిచి చూసి వంతెనను పూర్తి చేస్తామని హామీ ఇచ్చిన ఇప్పటి వరకు ఎలాంటి కదలిక లేదు. తాజాగా గ్రామస్థులు శుక్రవారం థర్మకోల్‌తో చేసిన తెప్ప సహాయంతో ప్రజలు ప్రాణాలు అరచేతిలో



పట్టుకొని బిక్కు బిక్కుమంటూ వాగు దాటారు. ఇంకెన్నాళ్ళు మాకి దుస్థితి అంటూ ప్రభుత్వ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇకనైన వంతెనపై ప్రత్యేక దృష్టి సారించి నిర్మాణం పూర్తి చేసి వాడుకలోకి తీసుకురావాలని గ్రామస్థులు కోరుతున్నారు.

# ప్రభుత్వ కొలువుకు పేదరికం అడ్డుకాదని నిరూపించిన భోజవ్వ





**కుభీర్, సెప్టెంబర్ 26 (ప్రభాత సమాచారం)**
ప్రభుత్వ కొలువుకు పేదరికం అడ్డు రాదని నిరూపించింది బేంద్రి భోజవ్వ. నిర్మల్ జిల్లా కుభీర్ మండలం పల్సి గ్రామానికి చెందిన బేంద్రి గణపతి,ఇంద్రబాయి దంపతులు ఇప్పటికీ రజక వృత్తి నిర్వహిస్తూ కూతురు భోజవ్వ ను ఉన్నతాభ్యాసం చేయించి ప్రోత్సహంతో పీఈటీ ఉద్యోగం సాధించేలా చేశారు. భోజవ్వ గ్రామంలోని నచికేత పాఠశాలలో ఏడవ తరగతి వరకు, 8 నుంచి పదో తరగతి వరకు అదే గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో, ఇంటర్ నిర్మల్‌లో, డిగ్రీ జగిత్యాల సోషల్ వెల్ఫేర్ గురుకుల డిగ్రీ కళాశాల చదువుకుంది. వరంగల్‌లోని కాకతీయ యూనివర్సిటీలో పూర్తి చేసింది. వరంగల్‌లోని పలు ప్రైవేటు పాఠశాలల్లో పీఈటీగా ఉద్యోగం చేస్తూ ఉండగానే 2023లో కేసీఆర్ ప్రభుత్వం పీడీల భర్తీకి నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ పరీక్షలో ఆమెకు జిల్లాలో మూడో ర్యాంకు వచ్చినప్పటికీ అనివార్య కారణాలవల్ల పోస్టింగ్ దక్కలేదు. ప్రస్తుత ప్రభుత్వం మూడు రోజుల క్రితం పీఈటీ పోస్టులను భర్తీ చేస్తూ ఫలితాలను విడుదల చేసింది. దీంతో ఆమెకు కేజీబీవీ నిర్మల్‌లో పోస్టింగ్ ఇచ్చారు. గురువారం ఆమె ఉద్యోగంలో జాయిన్ అయింది. పట్టుదల, కఠోర శ్రమ ద్వారా పేదరికం అడ్డంకిగా మారదని, లక్ష్యసాధనలో ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని ఆమె నిరూపించింది. తమ కూతురు ప్రభుత్వ కొలువు సాధించడంతో తల్లిదండ్రుల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. భోజవ్వను తాజా మాజీ సర్పంచ్ శ్రీరాముల రాజు ఆధ్వర్యంలో గ్రామస్థులు శాలువ పూలమాలతో సత్కరించారు. భోజవ్వను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు.



## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

### మున్సిపల్ కమిషనర్ గజానంద్

**ఆసిఫాబాద్, సెప్టెంబర్ 26 (ప్రభాత సమాచారం)**
పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆసిఫాబాద్ మున్సిపల్ కమిషనర్ గజానంద్ అన్నారు. స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా శుక్రవారం జిల్లా కేంద్రంలోని కొట్నక భీం రావ్ పిల్లల పార్కులో ప్రత్యేక పారిశుధ్య పనులు చేపట్టినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా ఈ నెల 17వ తేదీ నుండి వచ్చే నెల 2వ తేదీ వరకు పట్టణంలోని వివిధ వార్డులలో పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. పట్టణ వాసులు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రతలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ సర్వర్, టీఎంసి అరుణ, జవాన్, తదితరులు ఉన్నారు.

## కుభీర్‌లో పత్తి కొనుగోళ్లు ప్రారంభం



**కుభీర్, సెప్టెంబర్ 26 (ప్రభాత సమాచారం)**
మండల కేంద్రం కుభీర్‌లో శుక్రవారం నాగేష్ ఇండస్ట్రీస్‌లో వ్యాపారులు పత్తి కొనుగోళ్లకు శ్రీకారం చుట్టారు. డిజిటల్ వేయింగ్ మిషన్‌కు, జిన్నింగ్ మిల్లులో యంత్రాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్లాట్ కాంట వద్ద పత్తితో వచ్చిన వాహనానికి పూజలు చేసి రైతును సత్కరించారు. తూకం వేసి క్వింటాలు పత్తికి రూ. 7,251 ధర చెల్లించారు. మార్కెట్ కమిటీ చైర్మన్ గోనే కళ్యాణ్, వైస్ చైర్మన్ అహ్మద్, తాజా మాజీ సర్పంచ్ పానాజీ విజయ్ కుమార్, మార్కెట్ కమిటీ కార్యదర్శిమార్కెట్ కమిటీ కార్యదర్శి, సిబ్బంది, వ్యాపారులు రెడ్డిశెట్టి నాగేశ్వర్, రెడ్డిశెట్టి ఆనంద్, రెడ్డిశెట్టి సంతోష్, నాయకులు బోయిడి విట్టల్, ప్యాట లక్ష్మణ్, కొట్టే హనుమాండ్లు, కనకయ్య, కందూరి సీను, బషీర్, వ్యాపారులు, పత్తి రైతులు పాల్గొన్నారు.

## విద్యాభివృద్ధిలో తల్లిదండ్రుల పాత్ర కీలకం

**నిర్మల్, సెప్టెంబర్ 26 (ప్రభాత సమాచారం)**
ప్రతి విద్యార్థి కళాశాలకు తప్పనిసరిగా హాజరై అధ్యాపకులు బోధించిన అంశాన్ని సరిగ్గా అర్థం చేసుకోవాలని ఇంటి వద్ద తల్లిదండ్రులు సూచనలు పాటించాలని డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ తుకారం అన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు శుక్రవారం నిర్మల్ డిగ్రీ కళాశాలలో పోషకుల సమావేశం నిర్వహించి విద్యార్థుల చదువుపై తల్లిదండ్రులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు ప్రగతి నివేదికలను అడిగి తెలుసుకున్నారు. ప్రతిరోజు కళాశాలకు పిల్లలు వచ్చే విధంగా చూడాలన్నారు. కళాశాల అభివృద్ధికి తల్లిదండ్రులు సహకారం ఉండాలన్నారు. సమన్వయకర్త విజయలక్ష్మి పాల్గొన్నారు.



## ఖానాపూర్ మున్సిపల్ అభివృద్ధికి నిధుల కేటాయింపు



**ఖానాపూర్, సెప్టెంబర్ 26 (ప్రభాత సమాచారం)**
నిర్మల్ జిల్లా ఖానాపూర్ మున్సిపాలిటీ సుందరీకరణకు, అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేసినందుకు ఖానాపూర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు శుక్రవారం ఖానాపూర్ పట్టణ కేంద్రం తెలంగాణ చౌక్ వద్ద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇంచార్జీ మంత్రి జూపల్లి కృష్ణారావు, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్, చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆ పార్టీ మండల అధ్యక్షులు దొనికేని దయా నంద్ మాట్లాడుతూ ఖానాపూర్ ఎమ్మెల్యే పట్టణాన్ని అభివృద్ధి చేయడంలో భాగంగా నిధులు 15 కోట్లు ఖానాపూర్ మున్సిపాలిటీకి మంజూరు చేశారు. దీంట్లో సిసి రోడ్లు, డ్రైనేజీలు, పట్టణంలో ఉన్న రెండు కుంటలు, అంతర్గత రోడ్లు, ప్రధాన రహదారి, రింగు రోడ్లు, అభివృద్ధి చేసే అవకాశం కలిగిందన్నారు.

## గ్రీన్ ఇండియా ఛాలెంజ్‌లో భాగంగా ప్రతీ ఆలయంలో జమ్మి చెట్టు

**సారంగాపూర్, సెప్టెంబర్ 26 (ప్రభాత సమాచారం)**
మండలంలోని బీఆర్ఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం మండలంలో ప్రసిద్ధి గాంచిన అడెల్లి పోచమ్మ ఆలయం వద్ద జమ్మి చెట్టుకు పూజలు నిర్వహించి జమ్మి మొక్కను నాటారు. ఈ సందర్బంగా బీఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ అడెల్లి పోచమ్మ చైర్మన్ సింగం లక్ష్మీ నారాయణ మాట్లాడుతూ.. మాజీ రాజ్యసభ సభ్యులు జోగినిపల్లి సంతోష్ కుమార్ చేపట్టిన గ్రీన్ ఇండియా ఛాలెంజ్‌లో భాగంగా పర్యావరణాన్ని దృష్టిలో ఉంచుకొని చేపట్టిన మహా కార్యక్రమం గ్రీన్ ఇండియా ఛాలెంజ్ అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రీన్ ఇండియా ఛాలెంజ్ రాష్ట్ర కో-అడినేటర్ భోజనారాయణ, నిర్మల్ జిల్లా గ్రీన్ ఇండియా ఛాలెంజ్ ఇంచార్జ్ అశోక్ రాథోడ్,ఎం లక్ష్మణ్, సతీష్ గౌడ్, ప్రశాంత్ రాజేశ్వర్, ఏం.విట్టల్, నాయిక రాజన్న, తదితరులు పాల్గొన్నారు.





## మంత్రి పొన్నంను కలిసిన ఆటో యూనియన్ సభ్యులు

**బెల్లంపల్లి, సెప్టెంబర్ 26 (ప్రభాత సమాచారం)**
బెల్లంపల్లి పట్టణంలోని కాంట ప్రాంతంలో కేటాయించబడ్డ ఆటో యూనియన్ స్థలంలో నుండి పాత సిఎస్పి వద్ద ఏర్పాటు చేసే ఫ్రూట్ మార్కెట్ కు మున్సిపల్ అధికారులు దారి తీసే ప్రయత్నాలు విరమించుకోవాలని కోరుతూ శుక్రవారం రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు బెల్లంపల్లి ఆటో యూనియన్ అధ్యక్షులు కట్టా రాం కుమార్ ఆధ్వర్యంలో ఆటో యూనియన్ సభ్యులు వినతి పత్రం సమర్పించారు. దీనిపై స్పందించిన మంత్రి పొన్నం ప్రభాకర్ ఈ విషయాన్ని పరిశీలించి ఆటో యూనియన్ సభ్యులకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కు ఆదేశాలు ఇచ్చారు.

## అంగరంగ వైభవంగా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు

**రెబ్బెన, సెప్టెంబర్ 26 (ప్రభాత సమాచారం)**
కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెన మండలం ఇందిరానగర్ గ్రామంలో కొలువుదీరిన కనకదుర్గాదేవి స్వయంభు మహంకాళి దేవస్థానంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఉత్సవాలలో భాగంగా 5వ రోజు దుర్గమ్మ తల్లి శ్రీ లక్ష్మీదేవి అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చారు. ఈ సందర్భంగా భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి పట్టు వస్త్రాలు, ఒడిబియ్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. మహిళలు అధిక సంఖ్యలో తరలివచ్చి అమ్మవారికి కుంకుమ పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకుడు దేవర వినోద్ స్వామి భక్తులకు తీర్థ ప్రసాదాలు, అన్నదానం చేయగా ఆలయ కమిటీ అధ్యక్షుడు మోడెం తిరుపతి గౌడ్ పర్యవేక్షించారు.



## 'శుభ్రమైన గాలి - ఆరోగ్యకరమైన ప్రజలు' నినాదంతో పర్యావరణ పరిరక్షణ



**ఆసిఫాబాద్, సెప్టెంబర్ 26 (ప్రభాత సమాచారం)**
ప్రపంచ పర్యావరణ ఆరోగ్య దినోత్సవం పురస్కరించుకొని "శుభ్రమైన గాలి - ఆరోగ్యవంతమైన ప్రజలు" అనే నినాదంతో పర్యావరణ పరిరక్షణకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), ఇన్చార్జి జిల్లా విద్యాశాఖ అధికారి దీపక్ తివారి తెలిపారు. జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో గల జిల్లా అదనపు కలెక్టర్ ఛాంబర్‌లో కార్యక్రమం సంబంధిత గోడప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ... పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, ప్రపంచ పర్యావరణ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ప్రత్యేక నినాదంతో పర్యావరణ రక్షణకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. పర్యావరణ కాలుష్యం మానవ ఆరోగ్యం పై తీవ్ర ప్రభావం చూపుతోందని, నియంత్రణ దిశగా చెట్లు నాటడం, తక్కువ దూరాలకు వాహనాల వినియోగాన్ని తగ్గించడం వంటి చర్యల ద్వారా గాలి నాణ్యతను పెంపొందించవచ్చని తెలిపారు. పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని, విద్యార్థులు చిన్నతనం నుండే సమతుల్య వాతావరణాన్ని సృష్టించడంలో తమ వంతు పాత్ర పోషించాలని తెలిపారు.

# ఎత్తిపోతల పథకంతో రైతులకు మేలు

### ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి - రూ.32 లక్షలతో పునరుద్ధరణ పనులకు శంకుస్థాపన



**సారంగాపూర్, సెప్టెంబర్ 26 (ప్రభాత సమాచారం)**
ఎత్తిపోతల పథకం తో రైతులకు ఎంతో మేలు జరుగుతుందని ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి అన్నారు. మండలంలోని స్వర్ణ నది పరివాహక ఆలూరు గ్రామ ప్రాంతంలో గల ఎత్తిపోతల పథకం రూ.32 లక్షలతో పునరుద్ధరణ పనులకు శంకుస్థాపన చేసి మాట్లాడారు. ఎన్నో ఏళ్లుగా పునరుద్ధరణ నోచుకోక రైతులు నష్టపోయారన్నారు. రబీ పంటకు నీరందేలా సంబంధిత కాంట్రాక్టర్ పనులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు రావుల రామ్ నాథ్, వడ్డే రాజేందర్ రెడ్డి, గంగారెడ్డి, రామ్ శంకర్ రెడ్డి, బీజేపీ మండల అద్యక్షులు కాల్వ నరేష్ ,శ్రావణ్ కుమార్, సాహెబ్ 1రావు, పఠాని నర్సయ్య, బడిపోతన్న, గణపతి, చిన్నయ్య, మదు, భోజాన్న, ఎల్లన్న, విలాస్,తిరుమల చారి, రజిత్, విజయ్, లక్ష్మన్, అంబాజీ, కార్యకర్తలు గ్రామ రైతులు పాల్గొన్నారు.



## ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి

**సారంగాపూర్, సెప్టెంబర్ 26 (ప్రభాత సమాచారం)**
నేటి తరానికి చిట్యాల ఐలమ్మ జీవితం ఒక మార్గదర్శకమని, రజక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మునిమాన్కల లక్ష్మన్ పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో రజక సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ పోరాట వీరనారి చిట్యాల ఐలమ్మ 130వ జయంతి సందర్భంగా ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడారు. సాయుధ పోరాటంతో పెత్తందారు అణచివేతను వ్యతిరేకిస్తూ.. సమానత్వం కోసం పోరాడిన మహా గొప్ప మహనీయురాలని కొనియాడారు. నేటి తరానికి ఆమె ఒక మార్గదర్శకమని తెలిపారు. ప్రభుత్వం రజక వృత్తిదారుల కు సంక్షేమ పథకాలు అమలు అమలుచేసి ఆదుకోవాలని కోరారు. రజక సంఘం మండల నాయకులు రమేష్, సుమన్,గంగాధర్, పోషెట్టి, భీమేశ్, సంతోష్, సంఘం సభ్యులుగ్రామ ప్రజలు పాల్గొన్నారు.

### పీసిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో

## బతుకమ్మ చీరల పంపిణీ



**జన్నారం, సెప్టెంబర్ 26 (ప్రభాత సమాచారం)**
పీసిఆర్(పూర్ణచంద్రరావు) ఫౌండేషన్ ఆధ్వర్యంలో పొనకల్ గ్రామ పంచాయతీలోని గాంధీనగర్‌లో 50 మంది మహిళలకు శుక్రవారం బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. బతుకమ్మ పండుగను పురస్కరించుకొని చీరలను అందజేసినట్లు పీసిఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ములుగు ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఈ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఎంతో మంది పేద ప్రజలకు సహాయ సహకారాలు అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు చాకినాల భూమేష్, చింతల సతీష్, మేడిశెట్టి సత్యం, భూమా రావు పొనకల్ మాజీ ఎంపీటీసీ రాగుల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## బాసరలో కార్డెన్ సెర్చ్

### 37 వాహనాలు సీజ్

**ముథోల్, సెప్టెంబర్ 26 (ప్రభాత సమాచారం)**
ఆదిలాబాద్ జిల్లాలోని బాసర మండల కేంద్రంలోని శారదానగర్లో పోలీసులు కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. ఈ తనిఖీల్లో 37 ద్విచక్ర వాహనాలు, 6 ఆటోలు సరైన పత్రాలు లేకపోవడంతో పోలీసులు శుక్రవారం సీజ్ చేశారు. ముథోల్ సర్కిల్ పరిధిలోని 4 పోలీస్ స్టేషన్ల నుంచి 45 మంది పోలీసులు ఈ తనిఖీల్లో పాల్గొన్నారు. బాసర, తానూర్, ముథోల్, లొకేశ్వరం ఎస్సైలు శ్రీనివాస్, హన్మాన్లు, బిట్ల పెర్సిస్, అశోక్ ఉన్నారు.



## మానవ సంబంధాల వారధి 'యాత్రా దానం'



### మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల, సెప్టెంబర్ 26 (ప్రభాత సమాచారం)**
మానవ సంబంధాల వారధి – మానవత్వపు బహుమతి నినాదంతో తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ యాత్ర దానం కార్యక్రమం ద్వారా సేవలు అందించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో మంచిర్యాల డిపో మేనేజర్ శ్రీనివాసులు, అసిస్టెంట్ మేనేజర్ శ్రీలత, అసిస్టెంట్ ఇంజనీర్ సధాకర్ లతో కలిసి యాత్ర దానం కార్యక్రమం గోడప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అనాధ ఆశ్రమాలు, వృద్ధాశ్రమాలు, మానసిక దివ్యాంగులు, ఆశ్రయం పొందుతున్న వారిని ఆహ్లాదకర ప్రాంతాలు, దేవాలయాలు, ఆధ్యాత్మిక ప్రదేశాలకు తీసుకు వెళ్లేందుకు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ప్రారంభించిన యాత్ర దానం కార్యక్రమం ద్వారా దాతలు, స్వచ్ఛంద సంస్థలు, కార్పొరేట్ సంస్థలు, ప్రముఖులు తమ సేవలు అందించవచ్చని తెలిపారు. జీవితంలో ప్రత్యేకమైన, ఆనందకరమైన రోజులను ఇతరులకు శాశ్వతంగా గుర్తుండే విధంగా పండుగలు, దైవదర్శనాలు, విహారయాత్రలు, వైజ్ఞానిక యాత్రలకు యాత్ర దానాన్ని చేసి ఆనందాన్ని పంచవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి మరువలేనిది



**ఆసిఫాబాద్, సెప్టెంబర్ 26 (ప్రభాత సమాచారం)**
వీరనారి చాకలి ఐలమ్మ ఆశయాలతో జిల్లా అభివృద్ధికి సమిష్టిగా కృషి చేద్దామని కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా వెనకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వీరనారి చాకలి ఐలమ్మ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి ఎమ్మెల్యే కోవ లక్ష్మి, జిల్లా వెనకబడిన తరగతుల సంక్షేమాధికారి సజీవన్, కుల సంఘాల ప్రతినిధులతో కలిసి చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి నుంచి విముక్తి కోసం సామాజిక చైతన్యం కోసం, బహుజనుల హక్కుల కోసం పోరాడిన తెలంగాణ వీరవనిత చాకలి ఐలమ్మ అని కొనియాడారు. చాకలి ఐలమ్మ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని జిల్లా అభివృద్ధికి అందరం కృషి చేద్దామని తెలిపారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ అలీబీన్ అహ్మద్, నాయకుల మల్లయ్య, రవీందర్, భూమయ్య, సతీష్, మధుకర్, శంకర్, మారుతి, సరస్వతి, తదితరులు పాల్గొన్నారు.

## చించాలలో గాజుల పండుగ



**ముథోల్, సెప్టెంబర్ 26 (ప్రభాత సమాచారం)**
ముథోల్ మండలంలోని చించాల గ్రామంలో పెద్దమ్మ ఆలయంలో శుక్రవారం మహిళలు గాజుల పండుగను ఘనంగా జరుపుకున్నారు. గ్రామాల్లో ఉన్న మహిళలు,పిల్లలు , కలిసి ఒకరికొకరు గాజులు వేసుకోని స్వీట్లు పంచిపెట్టారు. ఈసందర్భంగా మహిళలు తమ చిన్ననాటి జ్ఞాపకాలు గుర్తు చేసుకుంటూ వివిధ ఆటల పోటీలో ఉత్సాహంగా పాలుపంచుకున్నారు. ఆనంతరం ఆలయంవద్ద అన్నదానం కార్యక్రమం నిర్వహించారు.



### రైల్వే అండర్ బ్రిడ్జ్ పనులు

## త్వరగా పూర్తి చేయాలని వినతి

**కాగజ్‌నగర్, సెప్టెంబర్ 26 (ప్రభాత సమాచారం)**
కాగజ్‌నగర్ సంజీవయ్య కాలనీ వద్ద రైల్వే అండం ్గ్రౌండ్ బ్రిడ్జ్ పనులను త్వరగా పూర్తి చేయాలని బీఆర్ఎస్ యువ నాయకులు చిట్టి వేంకటేశ్ ఆధ్వర్యంలో సిబాపు కాలనీ యువకులు శుక్రవారం సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబుకు వినతిపత్రం సమర్పించారు. ఈ బ్రిడ్జ్ పూర్తయితే సిబాపు కాలనీతో పాటు పరిసర గ్రామాలకు మేలు జరుగుతుందని వారు తెలిపారు. దసరా పండుగ తర్వాత పనులు ప్రారంభించి, వేగంగా పూర్తి చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

### అమ్మవారిని పట్టు వస్త్రాలు

## సమర్పించిన ఎమ్మెల్యే పాల్వాయి

**రెబ్బెన, సెప్టెంబర్ 26 (ప్రభాత సమాచారం)**
శరన్నవరాత్రుల సందర్భంగా రెబ్బన మండలం ఇందిరానగర్ గ్రామంలోని శ్రీ కనకదుర్గాదేవి స్వయంభూ శ్రీ మహంకాళీ దేవస్థానంలో శుక్రవారం అమ్మవారు మహాలక్ష్మి అలంకరణలో దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా సిర్పూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు అమ్మవారిని దర్శించుకొని, పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అధ్యక్షుడు తిరుపతి గౌడ్ ఎమ్మెల్యేను సన్మానించి, అమ్మవారి జ్ఞాపికను అందజేశారు.



## పార్టీ బలోపేతానికి కలిసి పని చేద్దాం



**ఆదిలాబాద్, సెప్టెంబర్ 26 (ప్రభాత సమాచారం)**
ఆదిలాబాద్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి పాత కొత్త అనే తేడా లేకుండా అందరూ కలిసి పని చేద్దాం అని జిల్లా గ్రంథాలయ చైర్మన్ మల్లెపూల నర్సయ్య అన్నారు. ఇటీవల తిరిగి కాంగ్రెస్ పార్టీలో చేరిన మాజీ డీసీసీ అధ్యక్షులు సాజిద్ ఖాన్ ను శుక్రవారం ఆయన స్వగృహంకు వెళ్లి మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి అభినందించారు. గ్రంథాలయ చైర్మన్ మాట్లాడుతూ... రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ గెలుపే లక్ష్యంగా పార్టీ శ్రేణులుకృషి చేయాలని కోరారు. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి వారికి అవగాహన కల్పించాలన్నారు.



## ఇసుక లారీలను అడ్డుకున్న గ్రామస్తులు

**కాసిపేట, సెప్టెంబర్ 26 (ప్రభాత సమాచారం)**
మంచిర్యాల జిల్లా కాసిపేట మండలం ముత్యంపల్లి సింగరేణి ఇసుక బంకర్‌కు వెళ్లే ఇసుక లారీలను గ్రామస్థులు అడ్డుకున్నారు. ఇసుక బంకర్ సంబంధించి నీళ్లు ఇళ్లలోకి, క్రీడా మైదానంలోకి, పార్క్ ప్రాంతాల్లోకి వస్తున్నాయని సింగరేణి అధికారులకు ఎన్ని సార్లు చెప్పినా పట్టించు కోవడం లేదని మండి పడ్డారు. ఇసుక బంకర్ నీళ్లు పోయేందుకు శాశ్వత పరిష్కారం చూపకపోవడం వల్ల పారిశుధ్య సమస్య నెలకొంటుందన్నారు. క్రీడా మైదానంలోకి నీరు చేరి బురదమయమైందని క్రీడాకారులు ఆవేదన వ్యక్తం చేశారు. బురదతో క్రీడలు ఎలా ఆడుతామని, సింగరేణి అధికారులు ఇంత నిర్లక్ష్యం వహించడం సరైంది కాదన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు బోయిని తిరుపతి, మైదం రమేశ్, గోలేటి స్వామి, బాబర్, తయూబ్, రాజన్న, సల్మాన్ తదితరులు పాల్గొన్నారు.

## దసరా రోజు వైన్‌షాపులు బంద్!




**ఆదిలాబాద్, సెప్టెంబర్ 26 (ప్రభాత సమాచారం)**
తెలుగు రాష్ట్రాల్లో దసరా వేడుకలు ఉత్సాహంగా జరగనున్నా, ఈసారి మద్యం ప్రియులకు నిరాశ తప్పలేదు. అక్టోబర్ 2న దసరా పండుగ, గాంధీ జయంతి ఒకే రోజు రావడంతో ఆ రోజున మద్యం అమ్మకాలు పూర్తిగా నిషేధం. ఇప్పటికే వైన్స్ షాపుల వద్ద 'దసరా రోజున షాపులు బంద్' అనే ఫ్లెక్సీలు కనిపిస్తున్నాయి. దీంతో మద్యం ప్రియులు ముందుగానే షాపుల వద్దకు వెళ్లి మద్యం కొంటున్నారు. సోషల్ మీడియాలోనూ దీనిపై రీల్స్ వైరల్ అవుతున్నాయి.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

**నిర్మల్, సెప్టెంబర్ 26 (ప్రభాత సమాచారం)**
నిర్మల్ జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం, సోన్, దిలవార్‌పూర్, నర్సాపూర్ (జి), సారంగాపూర్ మండలాలకు చెందిన 132 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను బీజేఎల్పీ నేత, ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి పంపిణీ చేశారు. ప్రైవేట్, కార్పొరేట్ ఆస్పత్రుల్లో ఖరీదైన వైద్య చికిత్స చేసుకోలేక ఆర్థిక ఇబ్బందులు పడుతున్న ఎన్నో కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఆసరాగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల బీజేపీ అధ్యక్షులు, నాయకులు పాల్గొన్నారు.



# సమష్టి కృషితోనే ఉత్తమ ఫలితాలు




**బెల్లంపల్లి, సెప్టెంబర్ 26 (ప్రభాత సమాచారం)**
విద్యార్థులు, తల్లిదండ్రులు ఉపాధ్యాయులు సమష్టిగా కృషి చేస్తే ఉత్తమ ఫలితాలు సాధించవచ్చునని జిల్లా ఇంటర్‌మీడియట్ అధికారి అంజయ్య, ప్రత్యేకాధికారి వెంకటేశ్వర్‌రావు అన్నారు. శుక్రవారం పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ టి స్వరూప అధ్యక్షతన మెగా పేరెంట్స్ టీచర్స్‌మీటింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా హాజరై వారు మాట్లాడారు. మెరుగైన ఫలితాల కోసం కళాశాలల్లో ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారని, తమ పిల్లలపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. అనంతరం గత విద్యా సంవత్సరంలో ఇంటర్‌మీడియట్‌లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థినులకు నగదు పురస్కారంతో పాటు బహుమతులు అందజేసి సన్మానించారు. సమావే శంలో కళాశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**కాసిపేట:** కాసిపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన పేరెంట్స్, టీచర్స్ మీటింగ్‌కు బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ స్పెషల్ ఆఫీసర్ వెంకటేశ్వర్‌రావు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. పిల్లలను క్రమంతప్పకుండా కళాశాలకు పంపించాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉంటుందని, కళాశాలకు వచ్చి న విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దద్దే బాధ్యత అధ్యాపకులపై ఉంటుందన్నారు. కళాశాల అభివృద్ధి, మరమ్మతుల కోసం రూ. 4.20 లక్షలను పేరెంట్స్ కమిటీ ఆధ్వర్యంలో ఖర్చు చేసేందుకు తీర్మానం చేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ శంకర్, మదర్స్ కమిటీ చైర్మన్ శ్రీదేవి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**మందమర్రిరూరల్ :** విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత స్థాయికి చేరుకోవాలని ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపఆల్ శ్రీనివాస్ పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని ప్రభుత్వ కళాశాలలో పేరెంట్స్ కమిటీతో సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, కళాశాల లెక్చరర్లు రామయ్య తదితరులు పాల్గొన్నారు.

## బతుకమ్మ పండుగ సంబరాలను ఘనంగా నిర్వహించాలి

**ఆసిఫాబాద్, సెప్టెంబర్ 26 (ప్రభాత సమాచారం)**
జిల్లాలో బతుకమ్మ పండుగ సంబరాలను ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు, జిల్లా సంక్షేమ అధికారి ఆడెపు భాస్కర్ లతో కలిసి అన్ని శాఖల అధికారులతో బతుకమ్మ పండుగ సంబరాల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ఈ నెల 27వ తేదీ మధ్యాహ్నం 2 గంటలకు జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన ఆవరణలో బతుకమ్మ పండుగ వేడుకలను నిర్వహించాలని తెలిపారు. ఈ వేడుకలలో కలెక్టరేట్ లో విధులు నిర్వహిస్తున్న మహిళ అధికారులు, ఉద్యోగులు, మహిళా సంఘాలు పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు. మున్సిపాలిటీలలో బతుకమ్మ సంబరాలపై హోర్డింగ్‌లు



ఏర్పాటు చేయాలని, బతుకమ్మ ముగింపు రోజు అధికారులు పూర్తి స్థాయి ఏర్పాట్లు చేయాలని తెలిపారు. బతుకమ్మ ఆడే ప్రదేశాలు, నిమజ్జనం చేసే చెరువులు, వాగుల వద్ద పారిశుధ్యం పనులు చేపట్టి వెలుతురు ఉండేలా విద్యుత్ దీపాలు ఏర్పాట్లు చేయాలని, ఎలాంటి ఇబ్బందులు జరగకుండా అధికారులు ఏర్పాట్లు చేయాలని తెలిపారు.

## గర్భిణీలు పోషకాహారం తీసుకోవాలి : ఐటీడీఏ పీవో ఖుష్బూ గుప్తా

**ఉట్నూర్, సెప్టెంబర్ 26 (ప్రభాత సమాచారం)**
ఉట్నూర్ సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్తా గర్భిణులకు సమయానుసారంగా పరీక్షలు చేయించుకోవాలని, ప్రభుత్వ ఆసుపత్రులలోనే ప్రసవాలు జరిపించుకోవాలని సూచించారు. శుక్రవారం ఇంద్రవెల్లి మండలంలోని మార్కాగూడ గ్రామంలో గర్భిణులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, గర్భిణులు అవసరమైన పరీక్షలు, మందులు, పౌష్టికాహారం సకాలంలో తీసుకోవాలని తెలిపారు.



## ప్రాజెక్టుల వదద్ద అప్రమత్తంగా ఉండాలి



**మంచిర్యాల, సెప్టెంబర్ 26 (ప్రభాత సమాచారం)**
జిల్లాలో కురుస్తున్న వర్షాలతో పాటు ఎగువ ప్రాంతాల నుండి శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టులోకి వరద నీరు చేరుతున్నందున అధికారులు నీటి మట్టం స్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని హాజీపూర్ మండలంలో గల ఎల్లంపల్లి ప్రాజెక్టు వద్ద నీటిమట్టం స్థితిని పరిశీలించారు.ప్రాజెక్టులోకి వరద నీరు చేరుతున్న నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని, జిల్లాలో వర్షాలు కురుస్తున్నందున ఏర్పడే వరద పరిస్థితులను సమీక్షించాలని తెలిపారు. ప్రాజెక్టులోకి చేరుతున్న వరద నీటిమట్టంపై ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ప్రజారక్షణ చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.





## సామూహిక కుంకుమార్చన

**జన్నారం, సెప్టెంబర్ 26 (ప్రభాత సమాచారం)**
జన్నారం మండలంలోని ఇంధన్‌పల్లి గ్రామంలో మహిళలతో వేద పండితులు సామూహిక కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించారు. దసరా శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా గ్రామంలో ఏర్పాటు చేసిన అమ్మవారిని వేద పండితులు శుక్రవారం మహాలక్ష్మి దేవి రూపంలో అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మహిళలతో సామూహిక కుంకుమార్చన చేయించారు.

## బస్సులో ప్రయాణించండి బహుమతి గెలుచుకోండి

**నిర్మల్, సెప్టెంబర్ 26 (ప్రభాత సమాచారం)**
టీజీ ఆర్టీసీ ఆధ్వర్యంలో దసరాకు లక్కీ డ్రా ద్వారా బహుమతులు అందించేందుకు నిర్ణయించినందున బస్సులెక్కి బహుమతి పొందాలని నిర్మల్ డిఎం పండరీ తెలిపారు. దసరాకు లక్కీ డ్రా నిర్వహణ రూ. 5.50 లక్షల విలువగల బహుమతులు గెలుచుకునే అవకాశం ఉందన్నారు. దసరా పండగ నేపథ్యంలో సెమీ డిలక్స్, సూపర్ లగ్జరి, రాజధాని ఏసీ ప్రయాణించే ప్రయాణికుల కొరకు లక్కీ డ్రా నిర్వహించాలని ఆర్టీసీ నిర్ణయించింది. ఈ లక్కీ డ్రాలో రీజియన్ కు ముగ్గురి చొప్పున 33 మందికి రూ. 5.50 లక్షల విలువ గల బహుమతులు సంస్థ అందచేయనున్నది. ఒక్కో రీజియన్ కు ప్రథమ బహుమతి రూ. 25 వేలు ద్వితీయ బహుమతి రూ. 15 వేలు తృతీయ బహుమతి రూ. 10 వేలు అందచేస్తున్నట్లు డిపోమేనేజర్ కే పండరి తెలిపారు. ఈ నెల 27 నుండి అక్టోబర్ 6 వరకు డిలక్స్, సెమీ డిలక్స్, సూపర్ లగ్జరి, లహరి నాన్ ఏసీ అన్ని రకాల ఏసీ బస్సులలో ప్రయాణించి మీరు దిగిన చోటే ప్రయాణ ప్రాంగణంలో డ్రా బాక్స్ ఉంటుంది. మీరు తీసుకున్న టికెట్ వెనకాల మీ పేరు, ఫోన్ నంబర్ వ్రాసి డ్రా బాక్స్ లో వేయండి. లక్కీ డ్రా అనంతరం అక్టోబర్ 8వ తేదీన రీజియన్ కార్యాలయంలో రీజినల్ మేనేజర్ చేతుల మీదుగా ముగ్గురి చొప్పున విజేతలను ఎంపిక చేసి నగదు బహుమతులు అందచేసి సంస్థ డ్రాలో గెలుపొందిన వారికి ఘనంగా సన్మానిస్తుందని డిపోమేనేజర్ కే పండరి తెలిపారు. ప్రయాణికులు ఈ సదావకాశాన్ని సద్వినియోగ పరచుకోవాలని ఆయన తెలిపారు.

# 'స్థానిక' ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించాలి



## అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్

**నిర్మల్, సెప్టెంబర్ 26 (ప్రభాత సమాచారం)**
జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం స్థానిక సంస్థల ఎన్నికల్లో విధులు నిర్వహించబోవు అధికారులకు కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి అధికారి తమ విధులకు సంబంధించి పూర్తి వివరాలపై తప్పనిసరి అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ప్రభుత్వ నియమాల ప్రకారం ఆయా అధికారులకు కేటాయించిన విధులను నిర్వర్తించి స్థానిక సంస్థల ఎన్నికలను ప్రశాంతంగా పూర్తయ్యేలా చూడాలని అన్నారు. శిక్షకులు అందించిన సమాచారాన్ని క్షుణ్ణంగా అర్థం చేసుకొని విధులు నిర్వహించాలని పేర్కొన్నారు. ఎన్నికల విధుల నిర్వహణలో ఎటువంటి సందేహాలు ఉన్నా, పైఅధికారులను అడిగి నివృత్తి చేసుకోవాలని వివరించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో జడ్పీ సీఈవో గోవింద్, డిఈఓ భోజన్న, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.





### మహిళా చైతన్యానికి
# చాకలి ఐలమ్మ ప్రతీక
## ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

**ఆదిలాబాద్, సెప్టెంబర్ 26 (ప్రభాత సమాచారం)**
మహిళా చైతన్యానికి, ఆత్మగౌరవానికి చాకలి ఐలమ్మ ఒక ప్రతీక అని ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయంలో చాకలి ఐలమ్మ జయంతి వేడుకల సందర్భంగా ఎస్పీ అఖిల్ మహాజన్, అధికారులు, సిబ్బంది పోలీస్ కార్యాలయం వద్ద ఐలమ్మ చిత్ర పటానికి పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ బి సురేందర్ రావు, డీఎస్పీ పోతారం శ్రీనివాస్, సిహెచ్ నాగేందర్, కమతం ఇంద్రవర్ధన్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, కార్యాలయం ఏవో భక్త ప్రహ్లాద్, సూపరింటెంట్లు సులోచన, సంజీవ్ కుమార్, సీసీ కొండరాజు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నాటు సారా స్వాధీనం



**బెజ్జూర్, సెప్టెంబర్ 26 (ప్రభాత సమాచారం)**
కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా చింతలమానేపల్లి మండలంలోని లంబాడిహెట్టి గ్రామ సమీపంలో నాటు సారా రవాణా చేస్తున్న వాహనాన్ని పట్టుకున్నట్లు సిఐ రవి తెలిపారు. పక్క సమాచారం మేరకు వాహన తనిఖీలు చేయగా 10 లీటర్ల నాటుసారాయిని, ఒక ద్విచక్ర వాహనమును, మొబైల్ ఫోన్ ని స్వాధీనపరుచుకొని లంబాడిహెట్టి గ్రామానికి చెందిన జర్పుల అమర్ సింగ్పై కేసు నమోదు చేసి, (5) ఐదుగురు పాత నేరస్తులను తహశీల్దార్ ముందు బైండోవర్ చేసినట్టు సిఐ రవి తెలిపారు. ఈ దాడుల్లో ఎస్ఐలు లోబానంద్, సురేష్,సిబ్బంది కుమార్ తదితరులు ఉన్నారు.

### జాయింట్ సర్వే చేసి
# సమస్య పరిష్కరించాలి

**బెజ్జూర్, సెప్టెంబర్ 26 (ప్రభాత సమాచారం)**
కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా బెజ్జూర్ మండలంలోని చిన్న సిద్దాపూర్ గ్రామ రైతులు జిల్లా కలెక్టర్ ను కలిసి సమస్య విన్నవించారు. ముందుగా కాగజ్నగర్ పట్టణంలోని ఎమ్మెల్సీ దండే విఠల్ నివాసంలో ఆయనకు వినతి పత్రం సమర్పించారు. స్పందించిన ఆయన జిల్లా అధికారులతో మాట్లాడిన అనంతరం కలెక్టర్ కార్యాలయంలో ఏవోకు వినతి పత్రం సమర్పించారు. త్వరలో అటవీ శాఖ, రెవెన్యూ శాఖ జాయింట్ సర్వే నిర్వహిస్తామని తెలిపినట్లు రైతులు తెలిపారు.



# గంజాయి విక్రయిస్తున్న ముఠా అరెస్ట్



**మందమర్రి, సెప్టెంబర్ 26 (ప్రభాత సమాచారం)**
పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి అక్రమం గా విక్రయిస్తున్న ముగ్గురిని అరెస్టు చేసి, వారి నుంచి రూ. 15 వేల విలువగల 750 గ్రాముల గంజాయి, వెయ్యి రూపాయల నగదు, ఆటో, మూడు స్మార్ట్ ఫోన్లు స్వాధీ నం చేసుకున్నామని పట్టణ సీఐశశిధర్ రెడ్డి తెలిపారు. శుక్రవారం పట్టణంలోని సిఐ కార్యాలయంలో ఎస్ఐ రాజశేఖర్తో కలిసి నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రామగుండం టాస్క్ ఫోర్స్టీం, పట్టణ పోలీసులు శుక్రవారం పట్టణంలోని టోల్ప్లాజా వద్ద గల రెస్ట్ ఏరియా లో నిఘా ఏర్పాటు చేయగా, కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ఈజ్ గావ్ గ్రామానికి చెందిన గంజాయి విక్రయ దారుడు తరుణ్ సర్కార్, మంచిర్యాల పట్టణం తిలక్ నగర్కు చెందిన షేక్ అజీజ్, వనం సాయికృష్ణ కలసి గంజాయి విక్రయి స్తూ ఉండగా, పోలీసులు అదుపులోకి తీసుకున్నారన్నారు. కేసు నమోదు చేసుకుని నిందితులను రిమాండ్కు పంపినట్లు ఎస్ఐ తెలిపారు. హెడ్కానిస్టేబుల్ లక్ష్మయ్య, కానిస్టేబుల్ గోపాల్ ఉన్నారు.

# దసరా పండుగకైనా వేతనాలు చెల్లించండి




**ఆదిలాబాద్, సెప్టెంబర్ 26 (ప్రభాత సమాచారం)**
దసరా పండగ రోజున తమ కుటుం బాలను పస్తున ఉంచవద్దని గ్రామ పంచాయతీ కార్మికులు ప్రభుత్వాన్ని విన్నవించారు. 3 నెలల పెండింగ్ వేతనాలు చెల్లించాలని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట కార్మికులు నిరసన తెలిపారు. అనంతరం అదనపు కలెక్టర్ శ్యామల దేవికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు బొజ్జ ఆశన్న మాట్లాడుతూ... మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేసి, జీవో నెంబర్ 51 ని సవరించాలన్నారు. రాష్ట్రంలో అతి ముఖ్యమైన పండుగ రోజున గ్రామ పంచాయతీ కార్మికులను పస్తులుంచకుండా పెండింగ్ బకాయి తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ ప్రకారం పంచాయతీ కార్మికులకు వేతనాలు గ్రీన్ ఛానల్ ద్వారా కార్మికుల బ్యాంక్ అకౌంట్లలో జమ చేయాలని, మల్టీపర్పస్ వర్కర్స్ పని విధానం వలన ప్రమాదాలు జరిగి మరణిస్తున్న కార్మికులకు రూ. 20 లక్షల నష్టపరిహారం ప్రకటిం చాలని, జీవో నెంబర్ 51 ని సవరించి మల్టీ పర్పస్ వర్కర్స్ విధానం రద్దు చేయాలన్నారు.

# బాధితకుటుంబాలను పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు

**కుభీర్, సెప్టెంబర్ 26 (ప్రభాత సమాచారం)**
మండలంలోని పార్డి (బి) గ్రామానికి చెందిన అక్కి బాయి మరియు నిగ్వ గ్రామానికి చెందిన కదం శ్రీరామ్ పటేల్ లు అనరోగ్యం తో ఇటీవల మృతి చెందడంతో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బషీర్ మరియు నాయకులతో కలిసి ఇద్దరి కుటుంబ సభ్యులకు పరామర్శించారు. మృతి కి గల కారణాలు అడిగి తెలుసుకొని వారికి కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బంక బాబు పురాంశెట్టి రవికుమార్ మాజీ ఎంపీటీసీ కొట్టె హనుమల్లు,యువ నాయకులు సునీల్, శివాజీ,ప్రవీణ్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



### 73 దుకాణాలకు గెజిట్
# నోటిఫికేషన్ విడుదల
## నాలుగు స్లాబులుగా కేటాయింపు
## మొదటి రోజు 2 దరఖాస్తుల స్వీకరణ

**మంచిర్యాల, సెప్టెంబర్ 26 (ప్రభాత సమాచారం)**
మంచిర్యాల జిల్లాలో 73 ఏ4 మద్యం దుకాణాలకు శుక్రవారం జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి నందగోపాల్ గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేశారు. అక్టోబర్ 18వ తేదీ వరకు దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం ఉండటంతో ప్రభుత్వ నియమనిబంధనల మేరకు ఔత్సాహికులు దరఖాస్తు చేసుకునేందుకు సిద్ధమవుతున్నారు. రెండేండ్ల కాలానికిగాను రూ. 3 లక్షల రూపాయల అప్లికేషన్ ఫీజును ఈ ఏడాది నిర్ణయించారు. ఒక్కరు ఎన్ని దుకాణాలకైనా దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించింది.

**నాలుగు స్లాబులుగా కేటాయింపు...**
జిల్లాలో నాలుగు స్లాబులుగా మద్యం దుకాణాలున్నాయి. రూ. 50 లక్షల స్లాబులో 15 మద్యం దుకాణాలు, రూ. 55 లక్షల స్లాబులో 17, రూ. 60 లక్షల స్లాబులో 13, రూ. 65 లక్షల స్లాబులో 28 మద్యం దుకాణాలున్నాయి. ఇప్పటికే ఎస్టీలకు ఆరు, ఎస్సీలకు 10, గౌడ కులస్తులకు ఆరు దుకాణాలను లక్కీ డ్రా ద్వారా ఎంపిక చేసిన విషయం విధితమే. మిగితా దుకాణాలను ఓపెన్ కేటగిరీ కింద పరిగణించారు.

**మొదటి రోజు 2 దరఖాస్తుల స్వీకరణ...**
జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కార్యాలయంలో మంచిర్యాల ఎక్సైజ్ పరిధిలో ఇద్దరు (దుకాణం నెంబర్ 1, 6) శుక్ర వారం సాయంత్రం మద్యం దుకాణాలకు దరఖాస్తు చేసుకోగా జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి నందగోపాల్, సీఐలు దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా డీపీఈఓ నందగోపాల్ మాట్లాడుతూ గడువులోపు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల సమీపంలో గల సన్ షైన్ సీనియర్ సిటిజన్స్ డే కేర్ సెంటర్ లో గాని హైదరాబాద్ లోని కమిషనర్, ఆబ్కారీ - మద్య నిషేధ శాఖ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అక్టోబర్ 23న వీవీఆర్ గార్డెన్స్ లో అభ్యర్థుల ఎంపిక ఉంటుందని, లక్కీ డ్రాలో ఎంపికైన వారు డిసెంబర్ ఒకటో తేదీ నుంచి మద్యం దుకాణాలు నడిపించుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సీఐలు గురువయ్య (మంచిర్యాల), ఇంద్రప్రసాద్ (బెల్లంపల్లి), ఎం హరి (చెన్నూర్), ఎస్ సమ్మయ్య (లక్సెట్టిపేట), కందుల తిరుపతి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# MOVIE TIME







## మదరాసి ఓటీటీ డేట్ ఫిక్స్..

శివకార్తికేయన్ హీరోగా, స్టార్ డైరెక్టర్ ఏ.ఆర్. మురుగదాస్ దర్శకత్వం వహించిన యాక్షన్ థ్రిల్లర్ మదరాసి ఈ ఏడాది సెప్టెంబర్ 5న థియేటర్లలో విడుదలైంది. భారీ అంచనాల నడుమ విడుదలైన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద రూ. 100 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టింది.కానీ, ఈ సినిమాకి మిక్స్డ్ టాక్ రావడం విశేషం. ముఖ్యంగా తమిళంలో మంచి రెస్పాన్స్ వచ్చినప్పటికీ, తెలుగు రాష్ట్రాల్లో మాత్రం ఆశించిన స్థాయిలో ఆకట్టుకోలేకపోయింది. అయితే, ఇప్పుడు ఈ చిత్రం ఓటీటీ కోసం రెడీ అవుతోంది. అమెజాన్ ప్రైమ్ వీడియో ఈ సినిమాను అక్టోబర్ 1, 2025 నుంచి స్ట్రీమింగ్‌కు తీసుకొస్తున్నట్లు అధికారికంగా ప్రకటించింది. తెలుగు, తమిళం, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో ఈ చిత్రం అందుబాటులోకి రానుంది. థియేటర్ విడుదల తర్వాత కేవలం 4 వారాల వ్యవధిలోనే ఓటీటీలోకి రావడం విశేషం. ఈ చిత్రంలో రుక్మిణి వసంత్ కథానాయికగా నటించింది. ఆమె పాత్రకు మంచి గుర్తింపు వచ్చింది. అలాగే, యాక్షన్ హీరో విద్యుత్ జామ్వాల్, శబీర్, బిజు మీనన్ తదితరులు కీలక పాత్రల్లో నటించారు. మసాలా యాక్షన్ మరియు కమర్షియల్ ఎలిమెంట్స్‌తో కూడిన ఈ సినిమా మురుగదాస్ గత హిట్స్ దర్బార్, సికిందర్ స్టైల్లో సాగింది. అయితే, కొన్ని సన్నివేశాలు, కథన శైలి అందరినీ ఆకట్టుకోలేకపోయాయి. అనిరుధ్ రవిచందర్ సంగీతం అందించిన ఈ సినిమాలో పాటలకు మంచి స్పందన లభించింది. BGMకి కూడా థియేటర్లలో మంచి రెస్పాన్స్ వచ్చింది. ఈ చిత్రాన్ని శ్రీ లక్ష్మీ మూవీస్ పతాకంపై ఎస్.వి. ప్రసాద్ నిర్మించారు. థియేటర్లలో మిస్ అయిన వారు ఇప్పుడు అమెజాన్ ప్రైమ్ వీడియోలో చూసేయొచ్చు. మొత్తానికి, మిక్స్డ్ టాక్ వచ్చినా, భారీ కలెక్షన్లతో దూసుకెళ్లిన మదరాసి ఇప్పుడు ఓటీటీ ద్వారా మరింత మంది ప్రేక్షకులను ఆకట్టుకునే ప్రయత్నంలో ఉంది.

## 'OG' రికార్డుల మోత!

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్(Pawan Kalyan) తాజా చిత్రం OG బాక్సాఫీస్(OG Box Office Collections) వద్ద భారీ ఓపెనింగ్‌తో దుమ్మురేపింది. సుజీత్(Director Sujeeth) దర్శకత్వంలో తెరకెక్కిన ఈ గ్యాంగ్‌స్టర్ యాక్షన్ డ్రామా విడుదలైన తొలి రోజే ప్రపంచవ్యాప్తంగా రూ.154 కోట్ల గ్రాస్ వసూళ్లు సాధించి రికార్డు సృష్టించింది. పవన్ కెరీర్‌లోనే ఇదే అత్యధిక ఓపెనింగ్ కావడం విశేషం.ప్రత్యేకంగా తెలుగు రాష్ట్రాల్లో ఈ సినిమా అద్భుతమైన కలెక్షన్లు రాబట్టింది. ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ కలిపి మొత్తం డిస్ట్రిబ్యూటర్ షేర్ రూ.63 కోట్లు (జీఎస్టీ సహా) వచ్చింది. ఇది కూడా పవన్ కెరీర్‌లోనే అత్యధికమైన షేర్.

**కలెక్షన్లు ఇలా ఉన్నాయి..**

నిజాం: రూ.24 కోట్ల షేర్, సీడెడ్: రూ.7.5 కోట్ల షేర్, ఆంధ్ర: రూ.31.5 కోట్ల షేర్ ఈ అద్భుతమైన ఓపెనింగ్‌లో OGకు చాలా వరకు క్రెడిట్ ప్రీమియర్ షోలదే. సినిమా విడుదలకు ముందురోజు, అంటే సెప్టెంబర్ 24 రాత్రి షెడ్యూల్ చేసిన పేడ్ ప్రీమియర్లకు భారీ స్పందన వచ్చింది. ఫ్యాన్స్ భారీ ఎత్తున థియేటర్లకు రావడంతో, వసూళ్లు మాస్ లెవెల్లో దూసుకుపోయాయి. ఈ సినిమాను దానయ్య DVV నిర్మించగా, కథానాయికగా ప్రియాంకా మోహన్ నటించింది. బాలీవుడ్ నటుడు ఇమ్రాన్ హష్మీ విలన్‌గా పవర్‌ఫుల్ రోల్ చేశారు. సంగీతం అందించిన తమన్ సంగీతం, BGM సినిమాకు హైలైట్‌గా నిలిచింది.సినిమా కథ, పవన్ కళ్యాణ్ స్టైల్, స్వాగ్, యాక్షన్ సీన్స్ ప్రేక్షకులను థియేటర్ లో కట్టిపడేస్తున్నాయి. విడుదలైన తొలి రోజే బ్రేక్ ఈవెన్ టార్గెట్‌కు పెద్దమొత్తంలో దగ్గరైన OG, మొదటి వీకెండ్‌లో ఇంకెంత దూసుకెళ్తుందో చూడాలి. ఒక పక్క రాజకీయాల్లో బిజీగా ఉన్నా, పవన్ కళ్యాణ్ సినిమాల్లో కూడా అదే రేంజ్ క్రేజ్ చూపిస్తున్నారని OGతో తెలుస్తోంది. ఈ సినిమాతో ఫ్యాన్స్‌కి మళ్లీ పవన్ మాస్ ట్రీట్ అందినట్టే! నిర్మాతలు విడుదల చేసిన సమాచారం ప్రకారం, OG తొలి రోజున ప్రపంచవ్యాప్తంగా రూ.154 కోట్ల గ్రాస్ వసూలు చేసింది. ఇది పవన్ కళ్యాణ్ గత హయ్యెస్ట్ ఓపెనింగ్ అయిన హరి హర వీర మల్లుకి రెండింతలుగా ఉండటం విశేషం. అంతేకాదు, రజినీకాంత్ లోకేశ్ కనగరాజ్ కాంబినేషన్‌లో వచ్చిన కూలీ సినిమా ఓపెనింగ్‌ని కూడా ఇది దాటి పోయింది.


## సందీప్ రెడ్డి వంగ బంపర్ ఆఫర్!

'8 వసంతాలు' సినిమాతో టాలీవుడ్ లో హాట్ టాపిక్‌గా మారింది యంగ్ బ్యూటీ అనంతిక సనీల్ కుమార్. ఈ సినిమాలో అనంతిక ఆకర్షణీయమైన అందం, అభినయం, నటనతో ప్రేక్షకులను ఫిదా చేసింది. 19 ఏళ్లకే నటనతో పాటు కరాటే., కళరిపయట్టు, కత్తిసాము వంటి వివిధ నైపుణ్యాలను ప్రదర్శిస్తూ అందరినీ ఆశ్చర్యపరిచింది ఈ ముద్దుగుమ్మ. సినిమాకు మిక్స్డ్ టాక్ వచ్చినప్పటికీ.. అనంతిక నటనకు మంచి మార్కులు పడ్డాయి. 2015లోనే సినీ కెరీర్ మొదలు పెట్టిన అనంతిక రజనీకాంత్ 'లాల్ సలాం', 'మిలీ', 'రైడ్', వంటి తమిళ సినిమాల్లో నటించింది. ప్రస్తుతం తెలుగులో సత్తా చాటేందుకు ప్రయత్నాలు చేస్తోంది. ఈ క్రమంలో మరో బంపర్ ఆఫర్ పట్టేసింది ఈ ముద్దుగుమ్మ టాలీవుడ్ స్టార్ డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగ ఈ ముద్దుగుమ్మతో సినిమా తీసే ప్లాన్ లో ఉన్నారట. అయితే ఈ చిత్రానికి సందీప్ దర్శకుడు కాదు. నిర్మాతగా వ్యవహరించనున్నారు. సందీప్ రెడ్డి సొంత నిర్మాణ సంస్థ భద్రకాళి పిక్చర్స్‌పై ఇప్పటికే వచ్చిన అర్జున్ రెడ్డి, యానిమల్ చిత్రాలు భారీ విజయాన్ని అందుకున్నాయి. దీంతో అనంతికతో చేయబోయే స్క్రిప్ట్ కూడా బలంగా ఉండబోతున్నట్లు తెలుస్తోంది. ఈ సినిమాతో వేణు అనే కొత్త టాలెంట్ దర్శకుడిగా పరిచయం కాబోతున్నారు. గ్రామీణ నేపథ్యంలో చక్కటి ప్రేమ కథా చిత్రంగా ఉండబోతుందని టాక్. ఇందులో 'మేం' ఫేమస్ హీరో సుమంత్ ప్రభాస్ హీరోగా నటిస్తున్నారట. 'మేం ఫేమస్' చిత్రం బ్లాక్ బస్టర్ విజయాన్ని సొంతం చేసుకున్న సంగతి తెలిసిందే.

## హైపెక్కిస్తున్న పూరి - సేతుపతి కాంబో..



పాన్ ఇండియా లెవెల్‌లో తెరకెక్కుతున్న పూరి - సేతుపతి కాంబినేషన్ సినిమా పై ఆసక్తి రోజు రోజుకు పెరుగుతోంది. స్టైలిష్ డైరెక్టర్ పూరి జగన్నాథ్ తాజాగా విజయ్ సేతుపతితో కలిసి చేస్తున్న ఈ ప్రాజెక్ట్ గురించి మేకర్స్ ఒక ఆసక్తికర అప్డేట్‌ను విడుదల చేశారు ఈ సినిమా టైటిల్, టీజర్‌ను డైరెక్టర్ పూరి జగన్నాథ్ పుట్టినరోజైన సెప్టెంబర్ 28, 2025 న విడుదల చేయనున్నట్టు అధికారికంగా ప్రకటించారు. ఈ ప్రకటనతో పాటు ఒక ఇంట్రెస్టింగ్ ఫస్ట్ లుక్ పోస్టర్ కూడా విడుదలైంది. ఈ పోస్టర్ చూసిన తర్వాత, అభిమానులు టైటిల్‌పై ఊహాగానాలు చేయడం మొదలుపెట్టారు. ఈ సినిమాలో విజయ్ సేతుపతితో పాటు సమ్యుక్తా, టబు, విజయ్, బ్రహ్మాజీ, వీటీవీ గణేష్ వంటి ప్రముఖ నటులు ముఖ్య పాత్రల్లో కనిపించనున్నారు. ఈ భారీ చిత్రాన్ని పూరి కనెక్ట్స్, జెబీ మోషన్ పిక్చర్స్ సంస్థలు కలిసి నిర్మిస్తున్నాయి. మ్యూజిక్ డైరెక్టర్ మహతి స్వరసాగర్ సంగీతాన్ని అందిస్తున్నారు. పూరి జగన్నాథ్ గత కొన్ని సంవత్సరాలుగా వరుస ఫ్లాప్ లతో బాధపడుతున్నారు. లైగర్ సినిమాపై భారీ అంచనాలు ఉన్నప్పటికీ, అది ప్రేక్షకులను ఆకట్టుకోలేకపోయింది. విజయ్ దేవరకొండ హీరోగా నటించిన ఆ చిత్రం ఫుల్ పాన్ ఇండియా ప్రమోషన్‌లతో వచ్చినప్పటికీ బాక్సాఫీస్ వద్ద ఘోరంగా ఫెయిల్ అయింది. తర్వాత ఆయన తన హిట్ మూవీ ఇస్మార్ట్ శంకర్ కి సీక్వెల్‌గా డబుల్ ఇస్మార్ట్ తీసి, బాలీవుడ్ నటుడు సంజయ్ దత్‌ని విలన్‌గా తీసుకుని భారీగా తెరకెక్కించారు. అయితే ఆ సినిమా ప్రేక్షకుల్ని ఆకట్టుకోలేకపోయింది. పూరి మార్క్ డైలాగులు, స్టైల్ కంటే క్రింజ్ ఎక్కువ ఉందంటూ ప్రేక్షకులు రిజెక్ట్ చేశారు. అయితే, ఇలా వరుస పరాజయాల తర్వాత పూరి జగన్నాథ్ ఎవ్వరూ ఊహించని విధంగా విజయ్ సేతుపతితో సినిమా ప్రకటించి అందరిని ఆశ్చర్యపరిచారు. ఇది ఆయన కెరీర్‌కు మళ్లీ హిట్ ఇవ్వాలని అభిమానులు ఆశిస్తున్నారు. ఇప్పటివరకు టెంటేటివ్ టైటిల్ పూరి - సేతుపతిగా ఉంది. సెప్టెంబర్ 28న టైటిల్, టీజర్ విడుదల కాబోతున్న నేపథ్యంలో, ఈ సినిమా మీద క్రేజ్ మరింత పెరిగింది.







# ప్రకృతి రమణీయం.. ఆధ్యాత్మిక శోభితం

- నేడు, రేపు గంగ నీళ్ల జాతర
- అమ్మలగన్నమ్మ అడెల్లి మహా పోచమ్మ
- జాతరకు ముస్తాబైన ఆలయ ప్రాంగణం
- అడెల్లి మహా పోచమ్మ ఆలయ చరిత్ర ఘనం

**సారంగాపూర్, సెప్టెంబర్ 26 (ప్రభాత సమాచారం)**

నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండలం అడెల్లి గ్రామంలో వెలసిన మహా పోచమ్మ కరుణామయిగా, కల్పవల్లిగా ప్రసిద్ధి చెందింది. కోరిన కోర్కెలు తీర్చే కొంగు బంగారంగా భక్తులు అమ్మను ఆరాధిస్తారు. అడెల్లి పోచమ్మగా, చల్లంగా చూసే చక్కని తల్లిగా మహాశక్తి ఇక్కడ పూజలందుకుంటోంది. శని, ఆదివారం ఆ శక్తి స్వరూపిణికి 'గంగ' నీళ్ల జాతర అంగరంగ వైభవంగా జరుగుతుంది. అడెల్లి గ్రామంలో వెలసిన శివపార్వతుల కుమార్తెలయిన బ్రహ్మణి, మహేశ్వరి, కౌమారి, వైష్ణవి, వారాహి, ఇంద్రాణి, చాముండి విగ్రహాలు గర్భగుడిలో ఉన్నాయి. ఇలాంటివి దేశంలో మరెక్కడా ఉండవని వేద పండితులు చెబుతున్నారు. పరశురాముడు ఈ ప్రాంతంలో పర్యటించాడనీ, అప్పుడే పోచమ్మ గద్దెను ఏర్పాటు చేశాడని చారిత్రక ఆధారాలు తెలియజేస్తున్నాయి. ఎంతో శక్తిగల పోచమ్మ ఆలయ పరిసర ప్రాంతాలు వారిని చల్లంగా చూస్తుందనేది ఇక్కడి భక్తుల ప్రగాఢ విశ్వాసం. అడెల్లి మహా పోచమ్మ ఆలయం భక్తుల తాకిడితో ప్రతి ఆదివారం జాతరను తలపిస్తుంది. సహ్యాద్రి పర్వత శ్రేణుల పచ్చదనాన్ని పానుపులుగా చేసుకున్నట్లుండే సందర్శకులకు కనువిందు చేస్తాయి. స్థలపురాణం ప్రకారం పూర్వం అడెల్లి ప్రాంతంలో తీవ్ర కరవు సంభవించి తినడానికి తిండిలేని పరిస్థితి ఏర్పడింది. అనారోగ్యాల బారిన పడి ప్రజలు చనిపోవడం వల్ల ఊళ్లకు ఊళ్లే శ్మశానాలుగా మారిపోయాయి. దీంతో దిక్కుతోచని ప్రజలు తమను కాపాడమని శివుడిని ప్రార్థించారు. భక్తుల మొరను ఆలకించిన ఆయన ఈ ప్రాంతానికి రక్షకురాలిగాతన కుమార్తె అయిన పోచమ్మను పంపించాడు. తండ్రి ఆదేశాలతో భువికి చేరుకున్న పోచమ్మ ప్రజలకు అండగా నిలిచింది. సమృద్ధిగా వానలు కురిపించి కరవు నివారించి అమ్మవారు భక్తులు కోరినకోర్కెలు నెరవేర్చింది భక్తుల విశ్వాసం జాతర ఇలా ప్రారంభం నవరాత్రులకు ముందు గంగనీళ్ల జాతరను చేస్తారు. దసరాకు ముందు వచ్చే (అమావాస్య తర్వాత) శని, ఆదివారాల్లో ఈ జాతరను నిర్వహిస్తారు. శనివారం గర్భగుడిలోని పోచమ్మ విగ్రహానికి ప్రత్యేక పూజలు ణాలనూ తీసుకుని సాంగ్వీ సమీపంలోని గోదావరి తీరానికి చేరుకుంటారు. గొడిసెర్బ్, వంజర్, చేస్తారు. అనంతరం బాజాభజంత్రీలూ, డప్పు వాయిద్యాల నడుమ అమ్మవారు ధరించిన అన్ని ఆభర ప్యారమూర్, సారంగాపూర్, యాకర్పల్లి, కదిలి, దిలావర్‌పూర్, కంజర్ గ్రామాల మీదుగా సుమారు 35 కిలోమీటర్ల మేర ఈ యాత్ర సాగుతుంది. వేల సంఖ్యలో భక్తులు ఈ యాతలోపాల్గొంటారు. రాత్రికి అక్కడే బస చేసి ఆదివారం వేకువ జామున గోదావరి నీటిలో ఆభరణాలు శుద్ధి చేస్తారు. ప్రత్యేక వెండి కడవలో నీటిని తీసుకుని సాయంత్రానికల్లా తిరిగి ఆలయానికి చేరుకుంటారు. మార్గమధ్యంలో ఊరూరా ప్రజలు అమ్మవారికి మంగళహారతులు ఆభరణాలకు సమర్పిస్తారు. స్థానిక కోనేటి నీటిని గోదావరి నీటిలో కలిపి పోచమ్మ విగ్రహాన్ని అభిషేకించి, ఆభరణాలను అలంకరిస్తారు. ఈ క్రతువుతో జాతర ముగుస్తుంది. భక్తులు కూడా ప్రత్యేక పాత్రలతో గోదారి నీటిని తీసుకొచ్చి అమ్మవారికి సమర్పిస్తారు. పంటలు బాగాపండాలన్న ఉద్దేశంతో మిగిలిన నీటిని పంట పొలాల్లో చల్లుకుంటారు. రెండు రోజులపాటు జరిగే ఈ జాతరకు తెలంగాణతో పాటు మహారాష్ట్ర, ఒడిశా, ఛత్తీస్గఢ్ రాష్ట్రాల భక్తులూ అధిక సంఖ్యలో పాల్గొంటారు. అమ్మవారికి పెరుగన్నమంటే చాలా ప్రీతి. అందుకే, అమ్మవారికి కోనేటి నీటితో వండిన భక్తులు ఆ ఆలయం వంటచేసుకుని సహపంక్తి భోజనాలు చేయడం అనవాయితీ. పోచమ్మను పసుపుతోనే పూజించడం పూర్వం నుంచి వస్తున్న ఆచారం. అందుకే, ప్రతీ ఆదివారం గర్భగుడిలో పసుపురాశులు దర్శనమిస్తాయి.

**ఇలా చేరుకోవచ్చు...**

హైదరాబాద్ నుంచి 210 కిలోమీటర్ల దూరంలో నిర్మల్ జిల్లా కేంద్రం ఉంటుంది. అక్కడి నుంచి రోడ్డు మార్గంలో 20 కిలోమీటర్లు వెళితే సహ్యాద్రి పర్వతాల దిగువన ఉన్న పోచమ్మ సందర్శించవచ్చు. మహారాష్ట్ర, ఒడిశా, చత్తీస్గఢ్ తదితర ప్రాంతాల నుంచి రావడానికి అదిలాబాద్, బాసర, మహారాష్ట్రలోని ఇస్లాంపూర్ వరకూ రైలు సౌకర్యం ఉంది. అక్కడి నుంచి రోడ్డు మార్గం ద్వారా ఈ ఆలయానికి చేరుకోవచ్చు. ఆలయ పరిసరాల్లో విద్యుత్తు, తాగునీరు, వైద్య సదుపాయాలు ఉండేట్లు చర్యలు చేపట్టారు. భక్తుల రవాణా కోసం భైంసా, నిర్మల్, అదిలాబాద్ డిపోల నుంచి ప్రత్యేక బస్సులు నడపాలని ఆలయ నిర్వాహకులు డిపో మేనేజర్లకు విజ్ఞప్తి చేశారు. ఏఎస్పీ రాజేశ్ మీనా పర్యవేక్షణలో నిర్మల్ గ్రామీణ సీఐ కృష్ణ, సారంగాపూర్ ఎస్సై శ్రీకాంత్ సిబ్బందితో బందోబస్తుకు సన్నద్ధమవుతున్నారు.

## ఆలయ అభివృద్ధే ధ్యేయం



అడెల్లి మహాపోచమ్మ ఆలయాభివృద్ధే ధ్యేయంగా కమిటీ పనిచేస్తోందని చైర్మెన్ సింగం భోజాగౌడ్ అన్నారు. ప్రభుత్వం నుంచి అదనపు నిధుల రాబట్టి దేవస్థానం పురోభివృద్ధికి కృషి చేస్తామన్నారు. భక్తులకు నీటి సదుపాయంతో పాటు అదనపు షెడ్ల నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నామని, ఆలయ ప్రాంగణంలో వివిధ వ్యాపారాల నిర్వహణకు టెండర్లు నిర్వహించి, అదనపు ఆదాయాన్ని సమకూరుస్తున్నా మన్నారు. వచ్చే నెల అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపనకు ఏర్పా ట్లు చేస్తున్నామని, ఉన్నతాధికారులతో మాట్లాడి త్వరలో తేదీని ప్రకటిస్తామన్నారు. గంగనీళ్ల జాతర నేడు ప్రారం భమై 28 ఆదివారం ముగియనుంది. భక్తులకు ఎటు వంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. అధికారులు, ప్రజాప్రతినిధుల సమన్వయంతో ధర్మకర్తల కమిటీ ఆధ్వ ర్యంలో జాతరను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయన్నారు.

**-సింగం భోజాగౌడ్, అడెల్లి ఆలయ చైర్మన్**

# స్కందమాతగా సరస్వతీ అమ్మవారు



**ముథోల్, సెప్టెంబర్ 26 (ప్రభాత సమాచారం)**

నిర్మల్ జిల్లా బాసర శ్రీ జ్ఞాన సరస్వతీ దేవి సన్నిధిలో శరదీయ నవరాత్రులు ఘనంగా కొనసాగుతున్నయి.శుక్రవారం ఐదవ రోజు స్కందమాత రూపంలో సరస్వతీ అమ్మవారు దర్శనమిచ్చారు. స్కంద భగవానుడి తల్లి అయినందున అమ్మవారి ఈ రూపానికి స్కందమాత అని పేరు వచ్చింది.సింహవాహనంపై కూర్చొని చేతిలో కమలం, జలకలశం, ఘంటా ఉంటాయి. ఒక చేయి అభయముద్రలో ఉండగా స్కందుడు (కుమారస్వామి) ఆమె ఒళ్ళో కూర్చుని ఉంటాడు. స్కందమాతను ఆరాధిస్తే సంతాన ప్రాప్తి కలుగుతుందని భక్తుల నమ్మకం. ఆలయ వేద పండితులు, అర్చకులు అమ్మవారికి వేద మంత్రాలతో విశేష అర్చన నిర్వహించి పెరుగు అన్నం నైవేద్యంగా సమర్పించారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు అమ్మవార్లను దర్శించుకొని తమ మొక్కులు చెల్లించుకున్నారు. భక్తుల రద్దీకి అనుగుణంగా ఆలయ అధికారులు ఏర్పాట్లు చేశారు.

**అలరించిన కూచిపూడి నృత్యం...**

శరదీయ నవరాత్రి ఉత్సవాలు పురస్కరించుకుని ఆలయ కాలక్షేప మండపంలో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఆకట్టుకున్నాయి. బాసర కు చెందిన శ్రీనిధి విపంచి నాట్యాలయంకు చెందిన చిన్నారులు ప్రదర్శించిన కూచిపూడి నృత్యం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. నృత్య ప్రదర్శన చేసిన చిన్నరులను, గురువు శ్రీనిధిని ఆలయ అధికారులు అమ్మవారి ప్రసాదం, ప్రశంసా పత్రం అందజేశారు.





# ఆదిలాబాద్ రైల్వే స్టేషన్‌లో తల్లిపాల గది ప్రారంభం

**ఆదిలాబాద్, సెప్టెంబర్ 26 (ప్రభాత సమాచారం)**

మహిళ భద్రతతో పాటు వారి బిడ్డల క్షేమం కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. మహిళ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పోషన్ మహా కార్యక్రమంలో భాగంగా రైల్వే స్టేషన్‌లో బ్రెస్ట్ ఫీడింగ్ కియోస్కోను ఏర్పాటు చేశారు. శుక్రవారం ఆర్పీఎఫ్ ఐజీ ఆరోమ సింగ్ టాగూర్‌తో కలిసి కలెక్టర్ ముఖ్య అథితిగా హాజరై కియోస్కోను ప్రారంభించారు. అనంతరం రైల్వే స్టేషన్ లోని వెయిటింగ్ గదులను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాజర్షిషా మాట్లాడుతూ ప్రయాణంలో తల్లులకు బిడ్డకు పాలు ఇవ్వడానికి ఇబ్బందులు లేకుండా ప్రత్యేకంగా తల్లిపాల గది ఏర్పాటు చేశామన్నారు. ఆరు నెలల వరకు తల్లి పాలు బిడ్డకు ఎంతో అవసరమన్నారు. రోగ నిరోధక శక్తిని పెంచేందుకు తల్లి పాలు ఉపయోగకరంగా ఉంటాయన్నారు. తల్లులు వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

**రైల్వే తరపున సౌకర్యాలు కల్పిస్తున్నాం...**

ఆర్పీఎఫ్ ఐజీ ఆరోమ సింగ్ టాగూర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సెప్టెంబర్ 17 నుంచి పోషన్ మహాలో భాగంగా కియోస్కోను ఏర్పాటు చేశారన్నారు. రైల్వే తరపున కూడా సౌకర్యాలు కల్పిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో ఆర్పీఎఫ్ నాందేడ్ డివిజన్ సెక్యూరిటి కమిషనర్ అమిత్ ప్రకాష్ మిశ్ర, డిడబ్ల్యూఓ మిల్క, డీసీపీఓ రాజేంద్ర ప్రసాద్, యశోద పాల్గొన్నారు.



### సింగరేణి కార్మికులకు
# డబుల్ బొనంజా

**మంచిర్యాల, సెప్టెంబర్ 26 (ప్రభాత సమాచారం)**
సింగరేణి కార్మికులకు దసరా, దీపావళి బొనంజా నెల కొంది. దసరా, దీపావళి సందర్భంగా 40వేల కార్మిక కుటుంబాలకు లాభాల వాటా, బోనస్‌లు అందనున్నాయి. ప్రభుత్వ రంగంలో ఏ పరిశ్రమలో లేని విధంగా సింగరేణి కార్మిక వర్గం రెండు దశాబ్దాలుగా పొందుతున్నారు. లాభాల వాటా 34శాతానికి పెరిగి వేల నుంచి లక్ష రూపాయలు కార్మికులకు అందుతున్నాయి. సంస్థ లాభాలు పెరుగుతున్న కొద్ది కార్మికులకు వాటాశాతం పెర గడంతో పాటు ఆర్థిక ప్రయోజనం పెరుగుతోంది. 10శాతంతో ప్రారంభమైన లాభాల వాటా ఇప్పుడు 34శాతానికి పెరిగింది. 2000 సంవత్సరం రూ.300 కోట్ల లాభాలు ఉన్న సింగరేణి ఇప్పుడు రూ.6వేల కోట్ల లాభాలను ఆర్జిస్తున్నది. ఈ సంవత్సరం సింగరేణి కార్మికుల లాభాల వాటా రూ. 800 కోట్లు కేటా యించగా ఒక్కో కార్మికుడికి సరాసరి రూ.2లక్షలు. ఈ నెలాఖరున దసరా డబ్బులు కార్మికుల ఖాతాల్లో జమ అవుతాయి. సెప్టెంబరుకు సంబంధించిన సింగరేణి కార్మికుల వేతనాలు రూ.400 కోట్లపైబడి ఉంటాయి. దసరా అడ్వాన్స్ రూ.25వేల చొప్పున రూ.100కోట్లు కార్మికుల ఖాతాల్లో కేవలం పది రోజుల్లోనే జమ కానున్నాయి. అంటే మొత్తం 40 వేల మంది సింగరేణి కార్మికులకు రూ.1300కోట్లు పది రోజుల్లోనే ఖాతాల్లో జమకానున్నాయి. అక్టోబరులో వేతనాలు రూ.400కోట్లతో పాటు పీఎల్ఆర్ బోనస్ అంటే దీపావళి బోనస్ మరో రూ.400కోట్లు నెల రోజుల్లోనే రూ.800కోట్లు కూడా సింగరేణి కార్మికుల ఖాతాల్లో జమ అవుతాయి. సరాసరిగా ఒక్కో కార్మికుడికి రూ.5లక్షల నుంచి రూ.8లక్షల వరకు ఆర్థిక ప్రయోజనం జరుగుతుంది. 40వేల కుటుంబాల్లో ఈ ఆర్థిక వెసులుబాట పండుగ వాతావరణాన్ని ఏర్పాటు చేయనున్నది. కొత్త బట్టలు, కార్లు, ద్విచక్ర వాహనాలు కొనుగోలు చేయనున్నారు. కోల్‌బెల్ట్ ప్రాంతంలోని పది జిల్లాల్లో ఈ ఆర్థిక ప్రభావం కనిపించనున్నది. సింగరేణి పర్మినెంట్ కార్మికులకే కాకుండా సంస్థలో పని చేస్తున్న 30వేల కాంట్రాక్టు కార్మికులకు సైతం దసరా బోనస్‌గా ఒక్కొక్కరికి రూ.5,500 చెల్లిస్తున్నది. ఇది చిన్న మొత్తమైనా 30వేల మందికి రూ. 16.5కోట్లు లబ్ధి జరుగనున్నది. కోల్‌బెల్ట్ ప్రాంతంలో, పరిసర గ్రామాల్లో నాలుగైదు లక్షల మంది ఉల్లాసంగా, ఉత్సాహంగా పండుగను జరుపుకునే వాతావరణం ఏర్పడింది. ఆర్థిక వెసులు బాటుకు తోడు సాంస్కృతిక శోభను సంతరిం చుకునే తొమ్మిది రోజుల సద్దుల బతుకమ్మ సంబ రాలు, దుర్గాదేవి శరన్నవరాత్రులు కోల్‌బెల్ట్‌లో కొత్త ఉత్తేజాన్ని ఏర్పాటు చేశాయి.

### బూడిద వినియోగంలో
# ఎస్టీపీపీకి అవార్డు

**మందమర్రి, సెప్టెంబర్ 26 (ప్రభాత సమాచారం)**
బూడిద వినియోగంలో సింగరేణి థర్మల్ విద్యుత్తు కేంద్రం అవార్డు దక్కించుకుంది. న్యూదిల్లీ కేంద్రంగా శుక్రవారం మిషన్ ఎనర్జీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బెస్ట్ యాష్ మెనేజ్మెంట్ అండ్ యుటీలైజేషన్ ఇనీషియేటివ్ విభాగంలో అవార్డు వరించింది. ఈ సందర్భంగా గ్రిడ్ కంట్రోలర్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ డైరెక్టర్ రాజీవ్ పోర్వాల్, ముఖ్య శాస్త్రవేత, విభాగాధిపతి క్లైమేట్ ఛేంజ్ అండ్ గ్రీన్ మెటీరియల్ డివిజన్ సీఎస్ఐఆర్-ఎస్ఐఈఆర్ డాక్టర్ కృపాదం చేతుల మీదుగా ఎస్టీపీపీ యాష్ విభాగం డీజీఎం స్వామిరాజు, ఈఈ పౌల్ వినీత్ అవార్డు అందుకున్నారు.

# ఆదిలాబాద్ జిల్లాలో ఎడతెరిపి లేని ముసురు



- స్తంభించిన జన జీవనం
- జలకళను సంతరించుకున్న చెరువులు, ప్రాజెక్టులు
- ఎల్లంపల్లి ప్రాజెక్టు నుంచి నీటి విడుదల
- సదర్‌మాట్‌ను పరిశీలించిన ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు

**ఆదిలాబాద్, సెప్టెంబర్ 26 (ప్రభాత సమాచారం)**
ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా కుంభవృష్టి వర్షాలు కురుస్తున్నాయి. నాలుగు రోజుల క్రితం ప్రారంభమైన వానలు ఏక ధాటిగా కురుస్తుండడంతో జనజీవనం ఎక్కడికక్కడ స్తంభించిపోయింది. శుక్రవారం సైతం వర్షాలు కురిశాయి. 24 గంటల వ్యవధిలో అన్ని మండలాలను కలుపుకుని సరా సరి 5.7 మిల్లి మీటర్ల వర్షపాతం నమోదైంది. అత్యధికంగా జైనథ్ మండలంలో అత్యధికంగా వర్షపాతం నమోదైంది. మహారాష్ట్రలోనూ కురుస్తున్న భారీ వర్షాల కారణంగా దిగు వన ఉన్న ప్రాజెక్టులు, చెరువులు జలకలను సంతరించు కుంటున్నాయి. ఇక భారీ వర్షాలను దృష్టిలో ఉంచుకుని అధికార యంత్రాంగం అప్రమత్తమయింది. క్షేత్రస్థాయిలో అధికారులు అందుబాటులో ఉండాలని ఉన్నతాధికారులు స్పష్టమైన ఆదేశాలు జారీ చేస్తున్నారు. భారీ వర్షాలు కురుస్తుండడంతో పట్టణంలోని ప్రధాన వీధులు నిర్మానుష్యంగా మారాయి. అత్యవసరమైన పనులు ఉన్నవారు రెయిన్ కోట్లు ధరించి బయటకు వస్తున్నారు.వర్షం భారీగా ఉన్నప్పుడు పొలాలలో రైతులు విద్యుత్ మోటార్ల వద్ద జాగ్రత్తలు వహించాలని, విద్యుత్ స్తంభాలను గాని, వైర్లను కానీ చేతులతో తాకవద్దని అధి కార యంత్రాంగం సూచిస్తోంది. చెరువులు, కుంటలు, అలుగులు దగ్గర, ప్రధాన రహదారులపై ప్రవహించే వాగులు, వంకలు దగ్గర నీటి ప్రవాహం ఉన్న చోట అప్ర మత్తంగా ఉండాలని చెబుతున్నారు. ఇదిలా ఉంటె జిల్లా సరిహద్దున ఉన్న పెన్ గంగ నది ఉధృతంగా ప్రవహిస్తోంది. మహారాష్ట్ర నుండి వస్తున్న భారీ వరద నీటితో వాగు ప్రవాహం భారీగా పెరిగింది. దీంతో నది పరివాహక ప్రాంతాలపై అధికారులు దృష్టి సారించారు. ఉధృతంగా ప్రవహిస్తున్న పెన్ గంగ నది దృశ్యాలు ప్రకృతి ప్రేమికులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. మత్తడి వాగు ప్రాజెక్ట్‌లోకి వరద నీరు భారీగా వచ్చి చేరుతుండటంతో ప్రాజెక్టు గేట్లు ఎత్తే అవకాశం ఉన్నందున దిగువ ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.




# 'స్థానిక' ఎన్నికలకు సైరన్

**(ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి)**
స్థానిక సంస్థల ఎన్నికలపై ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. బీసీ రిజర్వేషన్‌ల జీవో విడుదల చేసింది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ శుక్రవారం ప్రభుత్వం జీవో నెం.9ను ప్రభుత్వం విడుదల చేసింది. ఆర్టికల్ 40 ప్రకారం స్టేట్ పాలసీ మేరకు నిర్ణయం తీసుకుంది. జీవోలో సామాజిక న్యాయం అంశాన్ని ప్రభుత్వం ప్రస్తావించింది. కాగా, మరోవైపు రాష్ట్రంలో స్థానిక ఎన్నికల నిర్వహణకు అవసరమైన కసరత్తు పూర్తయింది. పంచాయతీరాజ్ శాఖ క్షేత్రస్థాయిలో జిల్లా పరిషత్ ముఖ్య అధికారులు, జిల్లా పంచాయతీ అధికారులతో సంప్రదింపులు జరుపుతోంది. ఎన్నికల విధుల్లో పాల్గొనే రిటర్నింగ్ అధికారుల నుంచి చెక్‌పోస్టుల వరకు అన్నింటినీ ఎంపీడీవోలు ఖరారు చేశారు. గురువారం రాత్రే పంచాయతీరాజ్ శాఖ ఉన్నతాధికారులకు పంపినట్లు సమాచారం. క్షేత్రస్థాయిలో అధికారులు, సిబ్బంది ఎవరూ సెలవులు తీసుకోవద్దనే ఆదేశాలు సైతం పంపినట్లు వినికిడి.

**ఎన్నికల సంఘం సమావేశం..**
రాష్ట్ర ఎన్నికల సంఘం.. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై కీలక సమావేశం నిర్వహించడానికి సిద్ధమైంది. శనివారం ఉదయం 11 గంటలకు ఈ సమావేశం ప్రారంభం కానుంది. ఇందులో సీఎస్ రామకృష్ణా రావు, డీజీపీ జితేందర్, ఉన్నతాధికారులు పాల్గొన్న నుట్లు సమాచారం. శనివారం సాయంత్రం రాష్ట్ర ఎన్నికల సంఘం.. స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. పంచాయతీలు, వార్డులు, జెడ్పీటీసీలు, ఎంపీటీసీ స్థానాలకు ప్రత్యక్ష ఎన్నికలు నిర్వహించనున్నట్లు వెల్లడించింది. ప్రత్యక్ష ఎన్నికల అనంతరం పరోక్షంగా మండల పరిషత్‌లు, జిల్లా పరిషత్‌లకు చైర్‌పర్సన్‌ల ఎన్నికలను నిర్వహించనున్నట్లు పేర్కొంది.

**బీసీల హర్షం..**
బీసీ వర్గాల నుంచి ఈ నిర్ణయానికి విశేషమైన స్పందన లభిస్తోంది. ఈ రిజర్వేషన్ రాజకీయ భాగస్వామ్యానికి మాత్రమే కాకుండా.. గ్రామీణ, పట్టణ స్థానిక సంస్థల అభివృద్ధిలో బీసీల పాత్రను బలపరిచే దిశగా ఉంటుందని ప్రజలు భావిస్తున్నారు. బీసీ రిజర్వేషన్ పెంపు, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు మరిన్ని అవకాశాలు అందించడంతో.. సమాజంలోని వెనుకబడిన వర్గాల సాధికారతకు ఇది పెద్ద అడుగుగా నిలవనుంది. తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం సామాజిక న్యాయం, సమాన అవకాశాల దిశగా మరో కీలక ముందడుగని చెప్పుకుంటున్నారు.

**ఏర్పాట్లు చేస్తున్న అధికారులు..**
ఎన్నికల కమిషన్ ఇప్పటికే సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు నిర్వహించేందుకు వీలుగా అన్ని ఏర్పాట్లను పూర్తి చేసింది. ఎన్నికల నిర్వహణ అధికారులకు శిక్షణ కూడా ప్రారంభమైంది. ఈ నేపథ్యంలో మూడు రోజుల క్రితమే బీసీ రిజర్వేషన్ల ప్రక్రియను పూర్తి చేసి బీసీలకు, ఎస్సీలకు, ఎస్టీలకు ఇతరులకు ఏయే స్థానాలు రానున్నాయో జాబితాలను సీల్డ్ కవర్‌లో పంపించాలని అధికారులను ఆదేశించారు. అధికార యంత్రాంగం ఈ మేరకు వాటిని సిద్ధం చేసి పంపించింది.

# వాడసలు అఘోరీనే కాదు

- అఘోరీ పెద్ద ఛీటర్ ■ వాడి అసలు రూపం అదే
- నమ్మించి మోసం చేశాడు ■ ఒక్క మంత్రం రాదు
- అసలు నిజాలు తెలిశాకే వదిలేశా
- నా జోలికొస్తే ఊరుకోను ■ వర్షిణి సంచలన వ్యాఖ్యలు




**బెల్లంపల్లి, సెప్టెంబర్ 26 (ప్రభాత సమాచారం)**
అఘోరీ పెద్ద ఛీటర్ అని.. వాడసలు అఘోరీనే కాదని.. మందు, సిగరెట్ తాగుతాడని అఘోరీ బాధితురాలు వర్షిణి సంచలన వ్యాఖ్యలు చేసింది. లేడీ అఘోరీ శ్రీనివాస్ అరెస్ట్ తర్వాత మాయమైన వర్షిణి.. కొన్ని నెలల పాటు కనిపించలేదు. ఆమె ఎక్కడికి వెల్లిందంటూ సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున చర్చ జరిగింది. ఆమె పబ్‌లో డ్యాన్స్ చేసిన వీడియోలు కూడా వైరల్ అయ్యాయి. తాజాగా వర్షిణి శుక్రవారం మాట్లాడింది. అఘోరీ శ్రీనివాస్ గురించి సంచలన విషయాలు బయట పెట్టింది. అఘోరీ శ్రీనివాస్ తనను నమ్మించి మోసం చేశాడని తెలిపింది. ఇపుడు తాను వెళితే ఎవరో తెలియదు అంటున్నాడని చెప్పింది. అప్పట్లో మా ఇంటికి వచ్చి నాకు మాయ మాటలు చెప్పి నమ్మించాడని ఆవేదన వ్యక్తం చేసింది. రోడ్డు మీద బట్టలు లేకుండా తిరుగుతుంటే బట్టలు ఇచ్చామని.. అప్పుడే తనకు అఘోరీతో పరిచయం అయిందని తెలిపారు. ఇంటికి వచ్చి పూజలు చేస్తా అని చెప్పి మందు. సిగరెట్ తాగేవాడని.. ఒక్క ఫోన్‌తో లక్షలు వస్తాయని మాయ మాటలు చెప్పాడని వివరించింది. వాడి ట్రాన్స్‌లో పడి పెళ్లికి ఒప్పుకున్నానని.. నన్ను బలవంతంగా పెళ్లి చేసుకున్నాడని తెలిపింది. వాడితో బయటకు వెళ్ళినప్పుడు ఆడపిల్లగా చాలా ఇబ్బందులు పడ్డానని బాధను వ్యక్తం చేసింది. పూజలు రావు.. మంత్రాలు రావు... అఘోరీ శ్రీనివాస్‌కు అసలు పూజలు కాదు కదా వందేమాతరం కూడా పాడటం రాదని వర్షిణి సంచలన నిజాలు బయటపెట్టింది. వాడు అసలు అఘోరానే కాదని.. వాడితో ఉన్నన్నాళ్లు వాడి నోటి నుంచి ఒక్క మంత్రం కూడా వినలేదని తెలిపింది. వాడి గురించి అసలు నిజాలు తెలిశాకే వదిలేశానన్నారు. ఇప్పుడు తనకు తన తల్లిదండ్రులే దిక్కని వాళ్ళు తనను అర్థం చేసుకుని చేరదీశారని తెలిపింది. అఘోరీ వల్ల తన కెరీర్ డ్యామేజ్ అయిందని.. ఇప్పుడు తాను కెరీర్ మీద దృష్టి పెట్టాలని అనుకుంటున్నట్లు తెలిపింది. అఘోరీ నాజోలికి వస్తే ఊరుకునేది లేదని హెచ్చరించింది. ఆడపిల్లల జీవితాలతో ఆడుకోవద్దని వార్నింగ్ ఇచ్చింది.

# ఉధృతంగా ప్రవహిస్తున్న గోదావరి



**ముథోల్, సెప్టెంబర్ 26 (ప్రభాత సమాచారం)**
అల్పపీడన ద్రోణి ప్రభావంతో పాటు ఎగువన మహా రాష్ట్రలో కురుస్తున్న భారీ వర్షాలకు బాసర వద్ద గోదావరి నది ఉధృతంగా ప్రవహిస్తోంది. దీంతో అధికారులు గోదావరి నది పుష్కరఘాట్ వద్ద పుణ్యస్నానా లకు అనుమతి ఇవ్వడం లేదు. గోదావరి నదిలో పరిమితి సంఖ్యలోనే భక్తులకు పుణ్యస్నానాలకు అనుమతి ఇస్తు న్నారు. గోదావరి నది ప్రవాహం అధికంగా ఉండడంతో భక్తులకు ప్రమాదం పొంచి ఉందని నేపథ్యంలో పుణ్య స్థానాలకు అనుమతి ఇవ్వడం లేదని రెవెన్యూ అధికారులు తెలిపారు. గోదావరి నది ఘాట్‌మెట్లను ఆనుకొని వరద నీరు ప్రవహిస్తుంది.



# ఉద్యమమే ఊపిరిగా
# కొండా లక్ష్మణ్ బాపూజీ



- మూడు ఉద్యమాలను ముద్దాడిన యోధుడు లక్ష్మణ్ బాపూజీ
- ఆదిలాబాద్ జిల్లా వాంకిడి గ్రామంలో 1915లో జన్మించిన బాపూజీ
- నేడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి

**నిరంకుశ నిజాం వ్యతిరేక, తెలంగాణ ఉద్యమ నాయకులలో ప్రముఖుడైన కొండాలక్ష్మణ్ బాపూజీ ఆదిలాబాద్ జిల్లా వాంకిడి గ్రామంలో 1915 సెప్టెంబరు 27న జన్మించాడు. స్వాతంత్ర్య ఉద్యమంలో మరియు నిరంకుశ నిజాం వ్యతిరేక ఉద్యమంలోనూ చురుకుగా పాల్గొన్నాడు. 1952లో ఆసిఫాబాద్ నుంచి ఎన్నికై 1971 వరకు శాసనసభ్యునిగా కొనసాగారు.**

**నిరంకుశ నిజాం వ్యతిరేక** మరియు తెలంగాణ ఉద్యమ నాయకులలో ప్రముఖుడైన కొండాలక్ష్మణ్ బాపూజీ ఆదిలాబాదు జిల్లా వాంకిడి గ్రామంలో 1915 సెప్టెంబరు 27న జన్మించాడు. స్వాతంత్ర్య ఉద్యమంలో మరియు నిరంకుశ నిజాం వ్యతిరేక ఉద్యమంలోనూ చురుకుగా పాల్గొన్నాడు. 1952లో ఆసిఫాబాదు నుంచి ఎన్నికై 1971 వరకు శాసనసభ్యునిగా కొనసాగారు. నిఖార్సయిన తెలంగాణవాది. తెలంగాణ కోసం 1969లో మంత్రి పదవిని కూడా తృణప్రాయంగా వదిలివేసిన నిబద్ధత కలిగిన రాజకీయవేత్త. 1969 మరియు 2009-12 తెలంగాణ ఉద్యమాలలో పాల్గొన్నాడు. రాష్ట్ర చేనేత సహకార రంగానికి కూడా కృషి చేశారు. సెప్టెంబరు 21. 2012 నాడు 97 సంవత్సరాల వయస్సులో హైదరాబాద్‌లో మరణించాడు.

**బాల్యం, విద్య :** కొండా లక్ష్మణ్ బాపూజీ 1951 సెప్టెంబరు 27న ఆదిలాబాద్ జిల్లా వాంకిడిలో జన్మించారు. 3 సంవత్సరాల వయస్సు ఉన్నప్పుడే తల్లి మరణించింది. ప్రాథమిక విద్యాభ్యాసం ఆసిఫాబాద్‌లో, న్యాయశాస్త్ర విద్య హైదరాబాద్‌లో పూర్తిచేశారు. 1940లో న్యాయవాద వృత్తి చేపట్టారు.

**స్వాతంత్ర్య, నిరంకుశ నిజాం విమోచనోద్యమం :** 1940లో న్యాయవాద వృత్తి చేసేటపుడు బాపూజీ నిజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా పనిచేసేవారి తరఫున వాదించి కేసులను గెలిపించేవారు. 1942లో క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి దేశమంతటా ప్రజలు ఆనందోత్సాహాలలో పాల్గొంటున్నా, తెలంగాణ ప్రజలు నిజాం నిత్య అకృత్యాలకులోనై ఉండటాన్ని చూసి విమోచన ఉద్యమంలో పోరాడారు. 1947 డిసెంబరు 4న నిజాం నవాబుమీద బాంబులు విసిరిన నారాయణ రావు పవార్ బృందంలో కొండా లక్ష్మణ్ కూడా నిందితుడే. అజ్ఞాతంలో ఉండి ప్రాణం కాపాడుకున్నారు.

**రాజకీయ జీవితం :** 1952లో బాపూజీ తొలిసారిగా ఆసిఫాబాదు నియోజకవర్గంనుంచి కాంగ్రెస్ పార్టీ తరఫున శాసనసభకు ఎన్నికయ్యారు. 1957లో చిన్నకొండూరు నుంచి విజయం సాధించి అదే సంవత్సరం శాసనసభ డిప్యూటీ స్పీకర్‌గా ఎన్నికయ్యారు. 1962లో స్వల్ప తేడాతో ఓటమి చెందారు. అయితే ప్రత్యర్థి పాల్పడిన అక్రమాలపై కేసువేసి విజయం సాధించారు. 1967లో భువనగిరి నుంచి విజయం సాధించారు. కాసు బ్రహ్మానందరెడ్డి మంత్రివర్గంలో కేబినెట్ మంత్రిగా పనిచేస్తూ 1969లో ప్రత్యేక తెలంగాణ ఉద్యమ సమయంలో పదవికి రాజీనామా చేశారు. 1972లో భువనగిరినుంచి ఎన్నికయ్యారు. 1973లో పి.వి.నరసింహారావు తర్వాత సీఎం అయ్యే అవకాశం చేజారింది. ఇందిరాగాంధీ ఒప్పుకున్ననూ అప్పటి కేంద్ర హెూంశాఖామంత్రి ఉమాశంకర్ దీక్షిత్, జలగం వెంగళరావు పేరు ప్రతిపాదిస్తే ఆయన్ను సీఎం చేశారు.

**వ్యక్తిగత జీవితం :** బాపూజీ భార్య శకుంతల. ఈమె వైద్యురాలు. వీరికి ఇద్దరు కుమారులు, ఒక కూతురు. ఒక కుమారుడు భారత సైన్యంలో వైమానిక దళంలో ఉంటూ దేశసేవలో వీరమరణం పొందినారు.

**జలదృశ్యం :** 1958లో సచివాలయం సమీపంలో హుస్సేన్‌సాగర్ తీరాన (ప్రస్తుత నెక్లెస్ రోడ్డుపై) భూమికొని జలదృశ్యం నిర్మించుకున్నాడు. 2002లో చంద్రబాబు నాయుడు ప్రభుత్వం దాన్ని నేలమట్టం చేయగా కోర్టు తీర్పు బాపూజీకి అనుకూలంగా వచ్చింది. ఆయన అంత్యక్రియలు 22.09.2012న జలదృశ్యంలో జరిగాయి.

## నేడు లక్ష్మణ్ బాపూజీ జయంతి..

ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని పట్టణంలోని పద్మశాలీ భవనంలో శనివారం నిర్వహించనున్నట్లు పద్మశాలీ భవన నిర్మాణ కమిటీ సభ్యులు ఓ ప్రకటనలో తెలిపారు. కమిటీ సభ్యులు, పద్మశాలీ బంధువులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.






# నిర్మల్ జిల్లా జల సంరక్షణలో భేష్

- మరోసారి నిర్మల్‌కు జాతీయ సాయిలో గుర్తింపు
- జల్ సంచయ్ జన్ భాగీధారి పురస్కారం
- వినూత్న కార్యక్రమాలతో విజయాలు సాధిస్తున్న నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**ముథోల్, సెప్టెంబర్ 26 (ప్రభాత సమాచారం)**
నిర్మల్ జిల్లా గత కొన్ని రోజులుగా జాతీయ, రాష్ట్ర స్థాయిలో ఎన్నో గొప్పగొప్ప అవార్డు లు సాధిస్తూ వస్తుంది. జిల్లా ఖ్యాతి దేశవ్యాప్తంగా విరాజిల్లుతుంది. జిల్లా ప్రభుత్వ శాఖల్లో ఉత్తమ పనితీరుతో ఎంతో గొప్ప పేరు సంపాదిస్తూ, ఎన్నో అవార్డులు, రివార్డులు సొంత చేసుకుంటుంది. దీనంతటికి జిల్లా అధికారుల కార్యదీక్షనే కారణం. ముఖ్యంగా ఏడాది కాలంలో మూడు రంగాల్లో జాతీయ స్థాయిలో అవార్డులు లభించాయి. జల్ సంచాయ్ - జన భాగిధారి, పెంబి ఆస్పిరేషన్ బ్లాక్ కార్యక్రమాలు, బెస్ట్ టూరిజం విలేజ్ అవార్డు జిల్లాకు దక్కడం గర్వించదగ్గ విషయం.

**జల్ సంచాయ్ జన భాగిధారి..**
భూగర్భ జలాల సంరక్షణలో భాగంగా చేపట్టిన జల్ సంచాయ్ జన భాగిధారి కార్యక్రమంలో భాగంగా తీసుకున్న చర్యలకుగాను నిర్మల్ దేశవ్యాప్తంగా అపార ఖ్యాతి గడించింది. వర్షపు నీటి సంరక్షణ, మెరుగైన ప్రజ ల భాగస్వామ్యంలో భాగంగా నిర్దేశించిన అన్ని పనులు పకడ్బందీగా పూర్తిచేసినందుకు గాను కేటగిరి - 2లో జిల్లాకు జాతీయ స్థాయిలోనే రెండో ర్యాంకు సాధించి, కోటి రూపాయల నగదు బహుమతి సొంతం చే సుకుంది. ఇది జిల్లాకు ఎంతో గర్వకారణం. జల సంరక్షణలో భాగంగా చెరువులు, వాగులు, వానజలాల హార్వెస్టింగ్ స్ట్రక్చర్లు, చెక్‌డ్యాంల నిర్మాణం, వాటికి మరమ్మత్తులు చేపట్టి, భూగర్భజలాలను సంరక్షించేందుకు అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. ఈ కార్యక్రమాలన్నీ దేశవ్యాప్తంగా ఉన్నతాధికారుల మెప్పు పొందాయి. ఈ కార్యక్రమాల లో ప్రజలను ప్రత్యక్ష భాగస్వాములను చేయడంతో ఈ విజయం సొంతమైంది.

**పెంబి ఆస్పిరేషన్ బ్లాక్..**
ఇటీవలి నీతి అయోగ్ ఆస్పిరేషన్ బ్లాక్ కార్యక్రమంలో భాగంగా పెంబి బ్లాకు జాతీయస్థాయిలో నాలుగవ స్థానంలో నిలిచినం దుకు కాంస్య పతకం లభించింది. దీంతో జిల్లా పేరు మరొక్కసారి దేశవ్యాప్తంగా ఖ్యా తిని గడిచింది. నీతి అయోగ్ యాస్పిరేషన్ బ్లాక్ కార్యక్రమంలో భాగంగా కేంద్ర ప్రభు త్వం దేశంలోనే అత్యంత వెనుకబడిన 500 మండలాలను ఎంపిక చేసింది. జిల్లాలోని పెంబి బ్లాకు ఆస్పిరేషన్ బ్లాక్ కార్యక్రమంలో ఒక బ్లాకుగా ఎంపికైంది. వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి ధ్యేయంగా ఎంపిక కాబడిన పెంబి బ్లాకులో జిల్లా కలెక్టర్ ప్రత్యేక సూచనలతో అధికారులంతా ఆ ప్రాంత ప్రజల అభివృద్ధికై కృషి చేశారు. సంపూర్ణత అభియాన్ కార్యక్రమంలో భాగంగా. మూడు నెలలపాటు అభివృద్ధి కార్యక్రమాలు య జ్ఞంలా నిర్వహించారు. వ్యవసాయ, వైద్య, విద్యా, గ్రామీణాభివృద్ధి, సంక్షేమ, తదితర శాఖల అధికారులు త్రైమాసిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ముఖ్యంగా ప్రజల ఆరోగ్యం విషయాలలో విప్లవాత్మక మార్పు లు వచ్చాయి.

**ఉత్తమ పర్యాటక ప్రాంతంగా..**
ఉత్తమ హస్తకళల విభాగం, బెస్ట్ టూరిస్ట్ విలేజ్‌గా నిర్మల్ జిల్లా నిలిచింది. 2024 సెప్టెంబర్ 27న, ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా ఢిల్లీలోని విజ్ఞాన భవన్‌లో పర్యాటక రంగానికి సంబంధించి ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్కడ్, పర్యా టక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్‌ల అధ్యక్షతన కార్యక్రమం జరిగింది. కొయ్య బొమ్మల పునరుజ్జీవనానికి, హస్తకళలు కాపాడేందుకు అధికారులు చేపట్టిన చర్యలకు గాను బెస్ట్ టూరిస్ట్ విలేజ్ అవార్డు లభించింది. రాష్ట్రస్థాయిలోనూ నిర్మల్ జిల్లా పలు శాఖల పనితీరులో ఉత్తమ స్థానంలో నిలుస్తూ వచ్చింది.

**జిల్లాకు గర్వకారణం..**
'గడిచిన ఏడాది కాలంలో జిల్లాలోని వివిధ శాఖల్లో చేపట్టిన పనులకు మూడు రంగాల్లో జాతీయ స్థాయిలో ఉత్తమ అవార్డులు లభించాయి. ఇది జిల్లా అధికారుల కృషి, నిబద్ధతకు నిదర్శనం. జిల్లా చరిత్రలో మైలురాయి. పలు రంగాల్లో ఎన్నో విజయాలు సాధించేలా ప్రోత్సహించిన జిల్లా గత ఇన్‌చార్జి మంత్రి సీతక్క, ప్రస్తుత జిల్లా ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావుల ప్రోత్సాహం మరువలేనిది.

**వినూత్న కార్యక్రమాలతో ప్రజల్లోకి..**
జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన అభిలాష అభినవ్ నిర్మల్ జిల్లాలో వినూత్న కార్యక్రమాలను అమలుచేస్తూ, యంత్రాంగాన్ని సమిష్టిగా నడిపిస్తూ ప్రభుత్వ పథకాల ను క్షేత్రస్థాయిలో అమలుచేస్తున్నారు. దేశంలో ఎక్కడ లేని విధంగా బాలికల భద్రత, ఆర్థిక భరోసా, అక్షరాస్యత, ఆరోగ్యం, వంటి కార్యక్రమాలను అమలుచేసి మంచి ఫలితాలు సాధించారు. నిర్మల్ చరిత్రను తరతరాలకు అందించేందుకు ఐదు రోజు లపాటు ఇక్కడి చరిత్ర, ప్రాచీన కట్టడాలు, కవులు, సంప్రదాయం, సంస్కృతి, ఆచార వ్యవహారాలపై వేడుకలను నిర్వహించారు. గిరిజన ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు కల్పనకు నిరంతరం కృషి చేస్తున్నారు.

## ఈ విజయం జిల్లా ప్రజలు, అధికారులదే..



కొయ్య బొమ్మల తయారీ పరిశ్రమల అభివృద్ధిలో భాగంగా చేపట్టిన కార్యక్రమాలకు నిర్మల్ జిల్లా బెస్ట్ టూరిజం విలేజ్ అవార్డును సొంతం చేసుకుంది. ఇలా ఎన్నో అవార్డులు, రివార్డులు జిల్లాకు లభించడం సంతోషకరమైన విషయం. రాబోయే రోజుల్లో మరిన్ని రంగాల్లో జాతీయస్థాయిలో అగ్రస్థానం సాధించేలా కృషి చేస్తాం. ప్రజలందరినీ అన్ని కార్యక్రమాల్లో విస్తృతంగా భాగస్వామ్యం చేస్తాము. ప్రజ లకు, అధికారులందరికీ ఈ సందర్భంగా ధన్యవాదాలు, శుభాకాంక్షలు.

**-నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**





# అచ్చెల్లిలో విషాదం

- ఎలుగుబంటి దాడిలో దంపతులు మృతి
- శేఖర్, సుశీల కుటుంబ సభ్యుల్లో ఒకరికి ఉద్యోగం
- వైల్డ్ లైఫ్ ద్వారా ఇద్దరిపేరిట రూ.20లక్షల చొప్పున పరిహారం చెల్లిస్తామన్న ఎఫ్‌డీవో సుశాంత్
- అంత్యక్రియల కోసం రూ.20వేలు అందజేత
- దంపతుల మృతితో అచ్చెల్లిలో విషాద ఛాయలు
- ఆదుకుంటామని అధికారులు, నాయకుల హామీ





**సిర్పూర్ (టి), సెప్టెంబర్ 26 (ప్రభాత సమాచారం)** సిర్పూర్(టి) మండలం అచ్చెల్లి గ్రామంలో విషాదం నెల కొంది. పశువులను మేతకు తరలించిన దంపతులపై ఎలుగుబంటి దాడి చేయడంతో సంఘటన స్థలంలోనే మృతి చెందారు. దీంతో వారి నలుగురు పిల్లలు అనాథలుగా మారారు. అటవీ శాఖ, పోలీసు అధికారుల కథనం ప్రకారం.. అచ్చెల్లి గ్రామానికి చెందిన దూలం శేఖర్(45), దూలం సుశీల(38) భార్యాభర్తలు, వీరికి ముగ్గురు కూతుళ్లు, కుమారుడు ఉన్నారు. వీరు గ్రామంలో పశువులు కాస్తూ కుటుంబాన్ని పోషంచుకుంటున్నారు. గురువారం పెద్దబండ అటవీ ప్రాంతానికి పశువులను మేతకు తరలించారు. వెళ్లారు. సాయంత్రం శేఖర్, సుశీల ఇంటికి చేరలేదు. కానీ పశువుల మాత్రం ఇంటికి చేరుకున్నాయి. దీంతో ఆందోళనకు గురైన పిల్లలు ఈ విషయాన్ని బంధువులకు చెప్పారు. చీకట్లో అడవిలో గాలించినా ఆచూకీ లభించలేదు. శేఖర్ వద్ద ఉన్న సెల్‌కు ఫోన్ చేసినప్పటికీ రింగ్ వస్తున్నా ఎత్తడం లేదు. మరింత భయాందోళనకు గురైన పిల్లలు తక్షణమే ఎస్సై సురేష్‌కు సమాచారం అందించి తండ్రి ఫోన్ నంబర్‌ను ఇచ్చారు. దీంతో కౌటాల సీఐ సంతోష్, ఎస్సై సురేష్ అటవీ ప్రాంతంలో గాలింపు చేపట్టి రాత్రి 12 గంటల ప్రాంతంలో సెల్‌ఫోన్ సిగ్నల్స్ ఉన్న స్థలానికి చేరుకుని అక్కడ పడి ఉన్న మృతదేహాలను గుర్తించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. ఎలుగుబండి దాడి చేసిన ఆనవాళ్లు కనిపించడంతో మృతదేహాలను రాత్రి సిర్పూర్(టి) ఆసుపత్రి మార్చురీకి తరలించారు. శుక్రవారం ఉదయం కాగజ్‌నగర్ డీఎస్పీ వహిదోద్దీన్, డీఎఫ్‌వో సుశాంత్ సంఘటన స్థలాన్ని పరిశీలించారు. సంఘటనతో అచ్చెల్లి గ్రామంలో విషాద ఛాయలు అలుము కున్నాయి. నలుగురు పిల్లలు తల్లిదండ్రులు కోల్పోయి అనాథలయ్యారని బంధువులు, గ్రామస్థులు కన్నీరు మున్నీరయ్యారు.



**కుటుంబంలో ఒకరికి ఉద్యోగం..**

ఎలుగుబంటి దాడిలో మృతి చెందిన దూలం శేఖర్, సుశీల కుటుంబ సభ్యుల్లో ఒకరికి ఉద్యోగంతో పాటు వైల్డ్ లైఫ్ ద్వారా ఇద్దరి పేరిట రూ.20 లక్షల చొప్పున నష్ట పరిహారం ఇస్తామని డీఎఫ్‌వో సుశాంత్ అన్నారు. ఎలుగుబంటి దాడి చేయడంతోనే శేఖర్, సుశీలలు మృతి చెందారని అన్నారు. మృతుల అంత్యక్రియల కోసం అటవీ శాఖ నుంచి రూ.20 వేల తక్షణ సాయం అందజేశారు. అటవీ శాఖ తరపు అన్ని విదాల ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. ఇన్‌చార్జి ఎఫ్ఆర్వో ప్రవీణ్‌కుమార్, ఎఫ్ఎస్‌వో, ఎఫ్‌బీవోలు ఉన్నారు.

**బాధిత కుటుంబాన్ని ఆదుకుంటాం..**

సిర్పూర్(టి) మండలం అచ్చెల్లి అటవీ ప్రాంతంలో ఎలుగుబంటి దాడిలో భార్యభర్తలైన దూలం శేఖర్, దూలం సుశీల కుటుంబీకులను ఆదుకుంటామని ఎమ్మెల్సీ దండే విఠల్, ఎమ్మెల్యే హరీశ్‌బాబు అన్నారు. శుక్రవారం సిర్పూర్(టి) మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలోని మృతదేహాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనాథ పిల్లలకు ప్రభుత్వ పరంగా ఇందిరమ్మ ఇల్లు, ఐదు ఎకరాల భూమితో పాటు పిల్లల విద్యావైద్య పరంగా ఆదుకుంటామని చెప్పారు. ఇన్‌చార్జి మంత్రి కృష్ణారావు, అటవీ శాఖ మంత్రి కొండా సురేఖలకు ఎమ్మెల్సీ దండె విఠల్ ఫోన్‌లో విషయం తెలిపారు. బాధిత కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటామని మంత్రులు హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్సీ దండె విఠల్ తెలిపారు. మృతుల అంత్యక్రియల కోసం ఆర్థిక సహాయం అందజేశారు.

# అనాథ పిల్లలకు అండగా ఉంటా : కలెక్టర్ రాజర్షి షా





**ఆదిలాబాద్, సెప్టెంబర్ 26 (ప్రభాత సమాచారం)** జిల్లాలోని వివిధ విద్యాసంస్థల్లో చదువుతున్న అనాథ పిల్లలతో జిల్లా కలెక్టర్ రాజర్షి షా తొలిసారి సమావేశం అయ్యారు. జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో శుక్రవారం అనాథ పిల్లలు, కోవిడ్ పీఎం కేర్ ఫర్ చిల్డ్రన్‌లతో కలెక్టర్ సమావేమై వారిని ఆప్యాయంగా పలకరిస్తూ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యా, ఆరోగ్యం తదితర అంశాలపై పిల్లలతో చర్చించారు. ఈ సందర్భంగా ఆయుష్మాన్ భారత్ కార్డులు, ఆరోగ్యశ్రీ కార్డులు పంపిణీ చేశారు. అదేవిధంగా ఆర్‌బీఎస్‌కే కాంపు ద్వారా పిల్లల రక్తపరీక్షలు నిర్వహించారు. అనంతరం పిల్లలతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. జిల్లాలోని 202 మంది పిల్లలకు ఆరోగ్యశ్రీ, 8 మందికి ఆయుష్మాన్ భారత్ కార్డులు అందించామని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు. వసతి లేని అనాథ పిల్లల సంరక్షకులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని, వారి సమస్యల పరిష్కారానికి అన్ని విధాలుగా సహాయం అందిస్తామని కలెక్టర్ భరోసా ఇచ్చారు. ప్రతి మూడు నెలల కోసారి పిల్లలతో సమావేశమవుతామని పేర్కొన్నారు.



# వడ్డీ వ్యాపారులపై కొరడా జలుపించిన ఎస్పీ అఖిల్ మహాజన్

## జిల్లా వ్యాప్తంగా ఏకకాలంలో 43 బృందాలతో 13 మండలాల్లో ఆకస్మిక దాడులు







**ఆదిలాబాద్, సెప్టెంబర్ 26 (ప్రభాత సమాచారం)** రైతులు, అమాయక ప్రజల నడ్డి విరుస్తూ వారి రక్తాన్ని పిండి పీడుస్తున్న వడ్డీ వ్యాపారులపై జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ కొరడా జులిపిస్తున్నారు. శుక్రవారం ఆదిలాబాద్ జిల్లాలో ఏకకాలంలో 13 మండలాలలో 43 పోలీస్ బృందాలచే ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా 10 మండలాలలో దాదాపు 18 కేసులు నమోదు చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ తెలిపారు. వ్యవసాయ భూములు తాకట్టు పెట్టుకుని, వ్యవసాయ భూములు తమ పేర్లపై రాయించుకొని వడ్డీ నిర్వహిస్తున్న వడ్డీ వ్యాపారుల పై దాడులు. దాడులలో వడ్డీ వ్యాపారాల వద్ద నుండి ప్రామిసరీ నోట్ లు, బాండ్లు, చెక్కు బుక్కులు, ఖాళీ పేపర్స్, స్టాంప్ పేపర్స్, సేల్ డేట్స్ లాంటివి స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు. ముఖ్యంగా నార్నూరు మండలంలో బంగారం కుదువ పెట్టుకొని అధిక వడ్డీకి డబ్బులను ఇస్తూ ప్రజలను మోసం చేస్తున్న వ్యక్తి వద్ద నుండి 12 గ్రాముల బంగారం 235 గ్రాముల వెండి స్వాధీనం చేసుకున్నారు. ఒక్కసారిగా పోలీసుల దాడులు చేయడంతో వ్యాపారులు కంగుతిన్నారు.



## సదర్‌మాట్ ఆనకట్టను సందర్శించిన ఎమ్మెల్యే

**ఖానాపూర్, సెప్టెంబర్ 26 (ప్రభాత సమాచారం)** నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలం మేడం పల్లి గ్రామ పంచాయతీలో ఉన్న సదరమాట్ ఆనకట్ట వద్ద ప్రవాహ ఉధృతి తీవ్రంగా ఉన్నందున శుక్రవారం ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జు పటేల్ పరిశీలించారు. గత కొద్ది రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు గురువారం శుక్రవారం సదర్ మాట్ ఆనకట్ట వద్ద ప్రవాహం జోరు మీద ఉన్నది. ప్రవాహ తాకిడికి ఆనకట్ట రెండు గేట్లు కొట్టుకుపోయి కాలువలోనికి భారీగా వరద నీరు రావడంతో స్థానికులు అప్రమత్తంగా ఉండాలని ఆయన కోరారు. వెంటనే అధికారులతో మాట్లాడి గేట్ల మరమ్మత్తు త్వరగా చేయాలని ఆదేశించారు. పరివాహక ప్రాంతంలో తగు జాగ్రత్తలు చేపట్టాలని అధికారులకు సూచించారు.

## హామీలు అమలు అయ్యేవరకు పోరాటం

**లక్ష్మణచందా, సెప్టెంబర్ 26 (ప్రభాత సమాచారం)** రాష్ట్రంలో ప్రజల మద్దతు అధికారులకు వచ్చిన ప్రజాపాలన ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని ప్రజలకు అమలు చేసే వరకు బిజెపి పోరాటం చేస్తుందని బిజెపి నేత మహేశ్వర్ రెడ్డి అన్నారు. శుక్రవారం నిర్మల్ నియోజకవర్గంలోని సారంగాపూర్, లక్ష్మణచందా, మామడ మండలాల్లోఅభివృద్ధి పనులకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేశారు. సారంగాపూర్‌లో 30 లక్షలతో ఎత్తిపోతల పునరుద్ధరణ పనులు, మాముడాలు 50 లక్షలతో ఆలయాల అభివృద్ధి 20 లక్షలతో పట్టణంలో చిలుకమ్మఆలయం అభివృద్ధి పనులను ప్రారంభించారు.

